సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 21 సెప్టెంబర్ 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 219



## జగన్‌రెడ్డీ...

## ఇదే పోలీసులతో

# నీకు సంకెళ్లు!

- నువ్వొక మనుషివా... పశువుకంటే హీనం
- అన్నీ రాసిపెడుతున్నాం... ఎవ్వడినీ వదలం
- జగన్ నేతృత్వంలోనే స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం
- అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే తప్పుడుకేసులు
- ఉన్మాది పాలననుంచి విముక్తికి ధర్మపోరాటం
- జగన్ రెడ్డి రాక్షసపాలనపై చంద్రబాబు నిప్పులు
- చిత్తూరు జైలులో టిడిపి నేతలకు పరామర్శ
- అడుగడుగునా నీరాజనాలు పలికిన జనం

4,5

# సంక్షోభంలో సంక్షేమం!

- వరుసగా 4వరోజూ టిడిపి సభ్యుల సస్పెన్షన్
- టిడిపి ఆందోళనతో దద్దరిల్లిన ఉభయసభలు
- విషజ్వరాలపై విరుచుకుపడిన వీరాంజనేయస్వామి
- 11గంటలపాటు నిరాటంకంగా సాగిన శాసనమండలి
- ఫోర్జరీ కాకాని, 420 కాకాని అంటూ నినాదాలు




5

## విద్య, వైద్యరంగాలపై జగన్‌రెడ్డి కనికట్టు!

- చేసేదేమీ లేక అదేపనిగా బొంకుడు
- విద్య, వైద్య, ఆరోగ్యరంగంలో వైఫల్యాలు
- సిఎం అబద్ధాలు - అసలు నిజాలు



8

## వైసిపిది నీటిబుడగ సంక్షేమం...

# గుట్టు విప్పిన దీపక్ రెడ్డి!

- గణాంకాలతో సహా శాసనమండలి ముందుకు
- అసహనంతో ఊగిపోయిన వైసిపి మంత్రులు
- పేదవాడికి రూపాయి ఇచ్చి రూ.3 లాగేస్తున్నారు
- జగన్ రెడ్డి సంక్షేమం వెనుక అసలు రహస్యం ఇదే!
- శాసనమండలిలో రసవత్తరంగా, సుదీర్ఘంగా చర్చ



6

# మహాపురుషుడి మైలురాళ్లు




## నిమ్స్ ఆధునీకరణ

గుండె శస్త్రచికిత్స లాంటి
అధునాతన వైద్య సదుపాయాలు
పేదలకు అందుబాటులోకి
తీసుకురావటం కోసం
నిమ్స్‌ని అభివృద్ధి చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## ముఖ్యమంత్రితో ముఖాముఖి...

ప్రజల సమస్యలను స్వయంగా
తెలుసుకోవటానికి
'డయల్ యువర్ సీయం' కార్యక్రమాన్ని
1997 ఏప్రిల్ 28న దేశంలోనే
మొట్టమొదటిసారి చేపట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

## "ప్రపంచం నలుదెసలా తెలుగువాడు ఎక్కడికి వెళ్లినా విజయకేతనం ఎగురవేయాలి. అదే నా ఆకాంక్ష"



**#100YearsOfNTR #NTRLivesOn**

# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 10-11-2017
స్థలం : కడప జిల్లా, ఎర్రగుంట
హామీ : చదువుల విప్లవం, ఉద్యోగాల విప్లవం తీసుకొస్తా

96

## 95% హామీల అమలు అంటే ఇదేనా?

- తక్కువకు అమ్మాల్సి వస్తే సర్కారే కొనుగోలు
- రైతు భరోసా కింద ప్రతి రైతన్నకు రూ.50 వేలు
- బాబు రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదు
- ఎన్నికలయ్యే సరికి మీకున్న రుణం మొత్తాన్ని మీ చేతికే ఇస్తాం.. అవ్వాతాతలకు రూ. 2 వేల పింఛన్
- గ్రామ సెక్రటేరియట్ ఏర్పాటు.. పథకాలన్నీ అక్కడే మంజూరు చేస్తాం
- అందరికీ ఆరోగ్య భద్రత.. కిడ్నీ బాధితులకు పెన్షన్
- చదువుల విప్లవం, ఉద్యోగాల విప్లవం తీసుకొస్తాం
- ఖాళీగా ఉన్న 1.42 లక్షల ఉద్యోగాల భర్తీ
- పద్ధతి ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ
- నిరుపేదలకు 25 లక్షల ఇళ్లు కట్టిస్తాం
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే చూడలేకే అసెంబ్లీ బహిష్కరణ.. ఆ సమయంలో మా పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల పల్లెబాట

(ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ...

ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తా ... ముందే రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని ... పార్టీ అధ్యక్షుడు, శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. అన్నదాతలు తక్కువ రేటుకు అమ్మే పరిస్థితి రాకుండా చూస్తామని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమ ప్రభుత్వమే కొంటుందని భరోసానిచ్చారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వారితో మమేకం అయ్యేందుకు ఆయన తలపెట్టిన

మిగతా 2వ పేజీలో ▶

**ఫాతిమా విద్యార్థులకు న్యాయం చేయండి**

- సర్కారుకు వైఎస్ జగన్ డిమాండ్
- తమకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందంటూ జగన్‌కు విన్నవించిన ఫాతిమా విద్యార్థులు

6లో

## నేడు

అమ్మఒడి-నాన్న బుడ్డి, నాసిరకం మధ్యాహ్న భోజనం, జె-ట్యాక్స్‌తో పరిశ్రమల పరార్ వంటి వాటితో రాష్ట్రంలో విధ్వంసకర విప్లవం సృష్టించారు.

# మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# జగన్ రెడ్డీ... ఇదే పోలీసులతో నీకు సంకెళ్లు!

- నువ్వొక మనుషివా... పశువుకంటే హీనం
- అన్నీ రాసిపెడుతున్నాం... ఎవ్వడినీ వదలం
- జగన్ నేతృత్వంలోనే స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం
- అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే తప్పుడుకేసులు
- ఉన్మాది పాలననుంచి విముక్తికి ధర్మపోరాటం
- జగన్ రెడ్డి రాక్షసపాలనపై చంద్రబాబు నిప్పులు
- చిత్తూరు జైలులో టిడిపి నేతలకు పరామర్శ
- అడుగడుగునా నీరాజనాలు పలికిన జనం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - చిత్తూరు)

కుప్పంలో కార్యకర్తలకు అన్యాయం జరిగితే తమకే జరిగిందని భావించడంలో తమతో సహా అంతా కార్యకర్తలంతా జైలు వద్దకు తరలివచ్చి అండగా ఉంటామన్న భరోసా ఇచ్చామని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. కుప్పంలో అన్నక్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా విధ్వంసం సృష్టించిన వైసిపి నేతలు, పోలీసులు 72మంది టిడిపి నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదుచేశారు. ఈ కేసులో చిత్తూరు జైలులో ఉన్న ఎమ్మెల్సీ గౌనువాని శ్రీనివాసులుతో సహా పలువురు టిడిపి కార్యకర్తలను అధినేత చంద్రబాబునాయుడు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుదీర్ఘ అనుభవం కలిగిన నేను మొదటి సారి జైలుకు వచ్చాను. కార్యకర్తల పరామర్శ కోసం జైలుకు వచ్చాను. ఇప్పుడు జైల్లో ఉన్న వారు తప్పు చేసి జైలుకు వెళ్లలేదు. ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం వీళ్లు జైలుకు వెళ్లారు. కుప్పం ప్రజలను 35ఏళ్లుగా నన్ను ముద్దుబిడ్డగా గెలిపిస్తూ వచ్చారు. శాంతికి, మంచికి మారుపేరు కుప్పం మొత్తం బడుగు,బలహీనవర్గాలు ఉండే నియోజకవర్గం కుప్పం. నా పర్యటన ఉంటే ముందుగా ఉన్నతాధికారులు రూట్ చెక్‌చెయ్యాలి. శాంతి భద్రతలపై పర్యవేక్షణ చెయ్యాలి. అలాంటివేమీ చేయడం లేదు. బందిపోట్ల మాదిరి రాష్ట్రాన్ని దోచుకుంటూ ఉంటే నేను రాష్ట్రంలో తిరగకూడదు, ప్రశ్నించకూడదన్నదే అన్నదే వారిపై వారి మనోగతమని చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. చిత్తూరు జైలు ఆవరణలో కార్యకర్తలనుద్దేశించి చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## నా పర్యటనలో వైసిపి రౌడీలు ప్రవేశించారు!

నా పర్యటనలో కావాలని వైసిపి దొంగలు, రౌడీలు వచ్చారు. వస్తే పోలీసులు వారిని బయటకు పంపాలి. కానీ పంపలేదు. జగన్‌రెడ్డి నీకు వార్నింగ్ ఇస్తున్నా... రాష్ట్రం మొత్తం నిన్ను తరిమి కొట్టే పరిస్థితి వచ్చింది. నువ్వు రౌడీవి అయితే... రౌడీల గుండెల్లో నిద్రపోయే వ్యక్తిని నేను. కొల్లుపల్లిలో ఘర్షణపై ప్రశ్నిస్తే తిరిగి మన కార్యకర్తలపైనే లాఠీచార్జ్ చేశారు. అందరు పోలీసులు తప్పుడు పోలీసులు కాదు... కొందరు అక్రమ పోలీసు అధికారులు ఉన్నారు. అందరి లెక్కలు నేను రాసిపెడుతున్నాను. తప్పు చేసిన ఏ పోలీసులను వదిలేది లేదు. 1985లో నందమూరి తారాక రామారావును పదవినుంచి తొలగిస్తే పోరాడి గెలిచింది టిడిపి, తెలుగు ప్రజలు. అది మన చరిత్ర. ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతాం...మీ కేసులకు మేం భయపడం.

## మరో స్వాతంత్ర్య పోరాటం!

స్వాతంత్ర్యం కోసం నాడు గాంధీజీ చేసిన పోరాటం లాంటిదే నేడు మనం చేస్తున్నాం. నాడు బ్రిటీష్ వారిపై ప్రజలు పోరాడారు.... అదే తరహాలో నేడు ఉన్మాది జగన్ రెడ్డిపై పోరాడుతున్నాం. అరెస్టు చేసిన వారిపై హత్యాయత్నం కేసులు పెట్టారు. మీరు చంపదానికి వచ్చి తిరిగి వారిపైనే కేసులు పెడతారా? సెక్షన్ 324, 353, 143,147,148,427, 436, 506ల కింద సెక్షన్లు పెట్టారు. ఏం నేరం చేశారని ఈ సెక్షన్లు పెట్టి అరెస్టు చేశారు. మాఆస్తులు తగల బెట్టి మాపై తిరిగి కేసులు పెట్టారు. ఎస్సీలపై కూడా ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టిన ప్రభుత్వం ఇది. 6 ఎఫ్ఐఆర్లు వేసి 8 మందిని అరెస్టు చేశారు...మొత్తం 72 మందిపై కేసులు పెట్టారు. ఎఫ్ఐఆర్‌లో ఇతరులు అనిపెట్టి పేర్లుచేర్చుతూ వెళుతున్నారు. ప్రజలు కూడా ఆలోచించాలి. ప్రజల సమస్యలపై పోరాడుతుంటే కూడా కేసులు పెడుతున్నారు. జగన్ కేసులకు, పులివెందల బాంబులకు భయపడేవారు ఎవరూ లేరు.

## బాబాయ్‌ని చంపేసి మాపై తప్పుడు రాతలు!

బాబాయ్‌ని చంపి... నారాసుర రక్త చరిత్ర అన్నారు. జగన్ రెడ్డీ నీకు సిగ్గుందా? జగన్ సోదరి సుప్రీం కోర్టుకు వెళ్లి వేరే రాష్ట్రానికి కేసును బదిలీ చెయ్యమని అడిగింది. సిబిఐని కూడా బెదిరించే గొప్ప నాయకుడు సిఎం జగన్. ఇప్పుడు నీదగ్గర ఉన్న పోలీసులే నిన్ను అరెస్టు చేసే రోజు వస్తుంది. మావోయిస్టుల క్లైమోర్ మైన్స్‌కే భయపడని నేను.. నీకు భయపడతానా? నా మీటింగ్ కోసం వచ్చిన వారిని ఇలా జైల్లో చూస్తే చాలా బాధేస్తుంది. 69 ఏళ్ల వయసులో, నిజాయితీ పరుడు అయిన గౌనివాని శ్రీనివాసులపై తప్పుడు కేసు పెట్టి జైల్లో పెట్టారు. 72 మందిపై కేసులు పెట్టి....అంతా జైల్లో బాధపడుతుంటే పైశాచిక ఆనందం కోసం జగన్ కుప్పం వస్తున్నాడు. నేను పులివెందులకు నీళ్లు ఇచ్చాను.

## ఏంచేశారని కుప్పానికి జగన్ వస్తున్నారు?

ఏం చేశాడని జగన్ కుప్పం వస్తున్నాడు... ఎందుకు కుప్పానికి మూడేళ్లు అయినా హంద్రీనీవా నీళ్లు తేలేదు. అందరినీ జైల్లో పెట్టి ఆనందం పంచుకోవదానికి జగన్ కుప్పం వస్తున్నాడు? 175 సీట్లలో జగన్ గెలివడం కాదు... ముందు పులివెందుల గెలిచి చూపించు. ఏమని పులివెందులలో ఓట్లు అడుగుతావు... బాబాయ్‌ను చంపాను అని ఓట్లు అడుగుతావా? ముఖ్యమంత్రి నోరు తెరిస్తే అబద్ధాలు చెపుతున్నారు. రైతులు, పోలవరం, అమరావతితో సహా అన్ని అంశాలపై అబద్దాలు చెబుతున్నాడు. రాష్ట్రంలో కనీసం ఇసుక దొరికే పరిస్థితి లేదు...పేదల రక్తం తాగే ప్రభుత్వం ఇది మద్యనిషేదం అని నాసిరకం మద్యం అమ్ముతున్నారు.

## రాష్ట్రంలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం

రాష్ట్రంలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం నడుస్తుంది. అందరినీ బోను ఎక్కిస్తాం. కొందరు పోలీసులు గూండాల మాదిరిగా వ్యవహరిస్తున్నారు. కుప్పంలో పోలీసులు మఫ్టీలో వచ్చి టిడిపి కార్యకర్తలపై దాడి చేశారు. ఇవన్నీ లెక్కిస్తున్నా.....చట్ట వ్యతిరేకంగా పని చేసిన వారి లెక్కలు తేల్చుతా. కుప్పం నుంచి ధర్మ పోరాటం ప్రారంభం అయ్యింది. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా నేను అండగా ఉంటాను. కుప్పంలో సిఎం వస్తున్నారని నోటీసులు ఇచ్చి బైండోవర్ కేసులు పెడుతున్నారు. కుప్పం ప్రజలు కుప్పం నుంచి నగిరికి వెళ్లి రిపోర్ట్ చెయ్యాలని నోటీసులు ఇస్తున్నారు. పోలీసులు బ్రిటీష్ వారికంటే నీచంగా వ్యవహరిస్తున్నారు.

## తప్పుడు కేసులతో కార్యకర్తలకు మానసిక క్షోభ

అనవసరంగా కేసులు పెడితే ఎంత మానసిక క్షోభ ఉంటుందో పోలీసులు తెలుసుకోవాలి. పెళ్లి కుదిరిన సుబ్రహ్మణ్యంపై కేసు పెట్టారు....ఇప్పుడు కేసు కారణంగా పెళ్లి రద్దు అయ్యే అవకాశం ఉంది. మరో వ్యక్తి భార్య డెలివరీ ఉంది...అతన్ని కూడా జైల్లో పెట్టారు. జగన్ నువ్వు ఒక మనిషివా....పసువుకంటే హీనంగా ప్రవర్తిస్తున్నావు. నాపై కేసులు పెట్టాలని

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# సంక్షోభంలో సంక్షేమంపై టిడిపి ఆందోళన!

**వరుసగా 4వరోజూ టిడిపి సభ్యుల సస్పెన్షన్ ◆ టిడిపి ఆందోళనతో దద్దరిల్లిన ఉభయసభలు ◆ విషజ్వరాలపై విరుచుకుపడిన వీరాంజనేయస్వామి**




అమరావతి: రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో వరుసగా నాలుగోరోజు కూడా తెలుగుదేశం శాసనసభ్యులను అధికారపక్షం గొంతునొక్కింది. సంక్షోభంలో సంక్షేమం పేరుతో టిడిపి ప్రవేశపెట్టిన వాయిదాతీర్మానాన్ని తిరస్కరించిన స్పీకర్... నిరసన తెలుపుతున్న సభ్యులను నాలుగోరోజు కూడా సస్పెండ్ చేశారు. అంతకుముందు సంక్షోభంలో సంక్షేమం నినాదంతో నారా లోకేష్ ఆధ్వర్యంలో టిడిపి శాసనసభ పక్షం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల రద్దునిరసిస్తూ అసెంబ్లీ సమీపంలోని ట్రాఫిక్ పీఎస్ వద్ద తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. అన్న క్యాంటీన్లు,పెళ్లి కానుక, పండుగ కానుకలు, అంబేద్కర్ విదేశీ విద్యపథకాలు రద్దు నిరసిస్తూ ప్రదర్శన చేశారు. సబ్ ప్లాన్ నిధులు పక్కదారి, అమ్మ ఒడి కుదింపు, ద్వాక్రా కి టోకరా, కరెంట్ బిల్లుల ఆధారంగా ఫించన్ కోత తదితర అంశాలపై ఆందోళన చేపట్టారు. రేషన్ బియ్యం కుంభకోణం, ఎస్సి, ఎస్టి, బీసీలకు నయ వంచన నినాదాలతో నిరసన తెలుపుతూ కాలినడకన అసెంబ్లీకి వెళ్లారు.

### సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం గండి!

ఈ సందర్భంగా మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. తెలుగుదేశం అమలు చేసిన పథకాలపేర్లు మార్చి సగంకూడా ఇవ్వట్లేదు. వైసిపి నేతలే బియ్యం అక్రమ రవాణా చేస్తూ సంక్షేమానికి గండి కొడుతున్నారని అన్నారు. టిడిపి శాసనసభ పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదల పథ కాలను నిర్దాక్షిణ్యంగా రద్దు చేసింది. ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు.

### విషజ్వరాలపై విరుచుకుపడిన స్వామి!

శాసనసభలో రాష్ట్రంలో విషజ్వరాల అంశం చర్చకు వచ్చినపుడు కొండపి శాసనసభ్యుడు డోలా బాల వీరాంజనేయస్వామి అధికారపక్షం వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చింతూరు మండలంలో సీఎంను ఆకర్షించిన ఓ పాప కొద్దిరోజులకే డెంగ్యూతో మరణిస్తే.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం మరణాలు లేవని అసత్యాలు చెబుతున్నారు. కొండేపి నియోజకవర్గంలో బొచ్చు సుజాత, పొన్నం శారదలు విషజ్వరాలతో చనిపోవడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. తెలుగుదేశం హయాంలో సీజనల్ వ్యాధులు తగ్గాయని సీఎం ఇచ్చిన గణాంకాల ద్వారానే తెలుస్తోంది. దోమలపై దండయాత్ర, లార్వాలను నియంత్రించే కార్యక్రమం బ్రహ్మాండంగా చేశాం. తెలుగుదేశం అందించిన ఫలాలే వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు దక్కుతున్నాయి. హామీలివ్వడంలో ప్రభుత్వం ఘనం.. ఆచరణలో మాత్రం శూన్యమని దుయ్యబట్టారు.

### శాసనస మండలిలో తీవ్రస్థాయిలో వాగ్వివాదం

శాసనమండలిలో వ్యవసాయంపై చర్చసాగుతున్న సమయంలో మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి,టీడీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. వ్యవసాయాన్ని టీడీపీ హయాంలో నిర్లక్ష్యం చేశారని మంత్రి కాకాని ఆరోపించారు. నీరు చెట్టులో అవినీతి జరిగిందన్న కాకాని వ్యాఖ్యలపై టీడీపీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కోర్టులో ఫైళ్లు మాయం చేసి,కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు పోగొట్టారని కాకానిపై టీడీపీ సభ్యులు మండిపడ్డారు. ఫేక్ పత్రాలతో తప్పుడు ఆరోపణలు చేసి, దొంగకేసులు పెట్టించారంటూ దుయ్యబట్టారు. ఫోర్జరీ కాకాని, 420 కాకాని, కబ్జా కాకాని అంటూ టీడీపీ సభ్యుల నినాదాలు చేశారు.

### 11గంటలపాటు నిరాటంకంగా శాసనమండలి

రాష్ట్ర శాసనమండలి మంగళవారం 11 గంటలపాటు నిరాటంకంగా కొనసాగింది.వ్యవసాయం అనంతరం సంక్షేమంపై స్వల్పకాలిక చర్చ సాగింది. అధికారపార్టీ నేతల ప్రసంగం తర్వాత చర్చ మొదలుపెట్టిన టీడీపీ సభ్యుల ప్రసంగాన్ని అడుగడుగునా వైసీపీ సభ్యులు అడ్డుకున్నారు. వైసీపీ పాలనలో బడుగు బలహీన వర్గాలపై జరిగిన దాడిని, అన్యాయాన్ని సభ ముందుకు తెచ్చే ప్రయత్నంచేశారు. టీడీపీ సభ్యుల ప్రసంగానికి మంత్రులు మేరుగ నాగార్జున, ఉష్శశ్రీ చరణ్, చెల్లిబోయిన వేణుగోపాల్, అంజాద్ బాషా, ఎమ్మెల్సీలు పోతుల సునీత, గంగుల ప్రతాప్ రెడ్డి అడుగడుగునా అడ్డుతగిలారు. టీడీపీ సభ్యుల ప్రసంగానికి మంత్రి మేరుగ నాగార్జున అడ్డుపడటాన్ని ఒకానొక దశలో మండలి చైర్మన్ తప్పుబట్టారు.

# జగన్ రెడ్డీ... ఇదే పోలీసులతో నీకు సంకెళ్లు!

(4వ పేజీ తరువాయి)

సిఎం ఫైళ్లు వెతుకుతూనే ఉన్నాడు. కొండంత తవ్విన జగన్ కు వెంట్రుక కూడా దొరకలేదు. కుప్పంలో అన్న క్యాంటీన్ పై దాడి చేసిన వారిని ఏమని అడగాలి? పేదవాడి పొట్టకొట్టే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి, పేదవాడికి తిండిపెడితే నచ్చదు.

### మూడురాజధానుల పేరుతో మూడు ముక్కలాట

మూడు రాజధానుల పేరుతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూడు ముక్కలాట ఆడుతున్నారు. రాష్ట్రానికి రాజధాని ఏంది అంటే....మూడు ముక్కలు అని చెప్పాలి. వీటికి ఒకటే సమాధానం....ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని. మన రాజధాని అమరావతి. రాజధాని విషయంలో జగన్ మాట తప్పాడు...కానీ అమరావతిపై ప్రజలు మాట తప్పరు. ప్రతి గ్రామం నుంచి నీరు, మట్టి తీసుకువెళ్లి, ప్రజల అందరి ఆమోదంతో అమరావతి కట్టాము. ఒక్కవివాదం లేకుండా భూములు ఇచ్చిన రాజధాని రైతులది సంస్కారం....జగన్ ది అహంకారం. టిడిపి సంపద సృష్టించే పార్టీ....జగన్ సంపదను ధ్వంసం చేసే వ్యక్తి. జగన్ చేసేది అన్యాయం అని చెపుతున్నాం కాబట్టి మనపై కేసులు పెడతున్నాడు. అందుకే క్విట్ జగన్...సేవ్ ఆంధ్ర ప్రదేశ్ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. ప్రజాస్వామ్యంలో జగన్‌రెడ్డి లాంటి విధ్వంసపాలకులకు అవకాశమిచ్చే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతాయన్న విషయాన్ని రాష్ట్రప్రజలు గమనించాల్సిందిగా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తిచేశారు.

### నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు పరామర్శ

చిత్తూరు జైలులో ఉన్న టిడిపి సీనియర్ నేతలు కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివాని శ్రీనివాసులు, కుప్పం అర్బన్ పార్టీ ప్రెసిడెంట్ ఎస్.రాజ్ కుమార్, మాజీ జడ్ పిటిసి టి.మునుస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి మంజునాథ్, శాంతిపురం మండలపార్టీ మాజీప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.మణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.మునియప్ప, కుప్పం మండల తెలుగుయువత అధ్యక్షులు ఎం.సుబ్రహ్మణ్యం(సుబ్బు), పార్టీ కార్యకర్తలు ముఖేష్, కుప్పం మునిసిపాలిటీ నేతలకు చంద్రబాబు పరామర్శించారు. అదేవిధంగా చిత్తూరులో టీడీపీ నేత, మాజీ మేయర్ కటారి హేమలత ఇంటికి వెళ్ళి చంద్రబాబునాయుడు పరామర్శించారు. ఇటీవల ఓ ఘటనలో పోలీసు జీపు ఎక్కించడం తో తీవ్రం గా గాయపడి ఆసుపత్రి పాలైన హేమలత గాయాలపాలవుగా, చంద్రబాబునాయుడు ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## వైసిపిది నీటిబుడగ సంక్షేమం...

# గుట్టువిప్పిన దీపక్ రెడ్డి!

- గణాంకాలతో సహా శాసనమండలి ముందుకు
- అసహనంతో ఊగిపోయిన వైసిపి మంత్రులు
- పేదవాడికి రూపాయి ఇచ్చి రూ.3 లాగేస్తున్నారు
- జగన్ రెడ్డి సంక్షేమం వెనుక అసలు రహస్యం ఇదే!
- శాసనమండలిలో రసవత్తరంగా, సుదీర్ఘంగా చర్చ

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

వైసిపి ప్రభుత్వం గత మూడేళ్లుగా మరే పనులు చేయకుండా కేవలం సంక్షేమం మీదనే నెట్టు కొచ్చింది... వాస్తవానికి వైసిపి సంక్షేమం ఒక నీటిబుడగ... దాని వెనుక ఉన్న అసలు కథ ఏమిటో నేను గౌరవ సభ ముందు ఉంచుతున్నానంటూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి శాసనసభలో జగన్‌రెడ్డి సంక్షేమం వెనుక అసలు గుట్టువిప్పారు. వాస్తవానికి సంక్షేమం పేరుతో ఇస్తున్నది రూపాయి అయితే పేదవాడి నుంచి ధరల పెంపు, పన్నుల పెంపు, వివిధ వడ్డనల రూపంలో లాక్కుంటున్నది 3 రూపాయలంటూ వైసిపి ప్రభుత్వ సంక్షేమం వెనుక ఉన్న అసలు రహస్యాన్ని బట్ట బయలు చేశారు. వైసిపి సంక్షేమం అసలు రంగును తెలియజేస్తూ దీపక్‌రెడ్డి ఒక్కొక్కటిగా వదిలిన బాణాలకు వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు కకావికలమయ్యారు. తీవ్ర అసహనం, ఆగ్రహంతో దీపక్‌రెడ్డి ప్రసంగానికి అడుగడుగునా అడ్డుతగులుతూ వాస్తవాలను పెద్దల సభముందుకు తేకుండా చేసేందుకు విఫల యత్నం చేశారు. అయితే దీపక్‌రెడ్డి పట్టువదలని విక్రమార్కుడిగా తాను చెప్పదలుచుకున్న విషయాన్ని చాలా స్పష్టంగా సభ ముందుంచడంతో వైసిపి ప్రజా ప్రతినిధులు క్లీన్ బౌల్డ్ అయ్యారు.

### సంక్షేమంపై ఎవరెంత ఖర్చుచేశారు?

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమంపై బడ్జెట్ కేటాయింపుల్లో గరిష్టంగా 40శాతం ఖర్చు చేయగా, వైసిపి ప్రభుత్వ హయాంలో మూడేళ్లలో గరిష్టంగా 28 శాతం మాత్రమే ఖర్చుపెట్టారు. టిడిపి ప్రభుత్వం తొలి మూడేళ్లలో సంక్షేమంపై 2లక్షల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తే... మూడు సంవత్సరాల మూడునెలల్లో 1.65 లక్షల కోట్లు ఖర్చుచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇవ్వని 19పథకాలను కూడా అమలుచేసి 11వేల కోట్లు అదనంగా ఖర్చుచేసింది. గతమూడేళ్లలో వైసిపి ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నుంచి 30వేల కోట్లు పక్కదారి పట్టించింది. వైసిపి ప్రభుత్వం దళిత ద్రోహ ప్రభుత్వమా, జగన్ దళిత ద్రోహా... నేను ప్రశ్న మాత్రమే వేస్తున్నా. ఈ సమయంలో మంత్రి మేరుగ నాగార్జున అడ్డుత గులుతూ తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఆక్రోశిం చారు. ఈ సమయంలో దీపక్‌రెడ్డి మాట్ల డుతూ సున్ని తమైన మనసులు వారి హృదయాలు గాయ పర్చను. కేవలం ప్రశ్నలు మాత్రమే లేవనెత్తుతున్నానని తెలిపారు.



తెలుగుదేశం ప్రభుత్వం దళితుల కోసం అమలుచేసిన 18పథకాలను ఈ ప్రభుత్వం రద్దుచేసింది. దాని అర్థమేంది? ఎస్సీ, ఎస్టీల సబ్ ప్లాన్ లో వేలకోట్లు ఎందుకు దారిమళ్లించారు, వారికి కేటాయించిన నిధులు వారి సంక్షేమానికి ఎందుకు ఖర్చుపెట్టలేదు?

### టిడిపి హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రూ.40వేల కోట్లు

టిడిపి ప్రభుత్వం అయిదేళ్లలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లో టిడిపి 40వేల కోట్లు పైగా ఖర్చుపెట్టింది. అప్పుడు ఎస్సీ, ఎస్టీ కమిటీల ద్వారా పథకాల అమలుతీరును సమీక్షించాం. ఇప్పుడు అలాంటిదేమీ కన్పించడం లేదు. 2020-21 సంవత్సరంలో ఎస్సీ సబ్ ప్లాన్ లో 7,525 కోట్లు పక్కదారి పట్టించారు.. సూటిగా ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నా. అమరావతిలో అంబేద్కర్ ను గౌరవిస్తూ పార్కు, భారీ విగ్రహాన్ని మంజూరుచేస్తే వాటిని ఎందుకు రద్దుచేశారు. ఈ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నా. ఈ సమయంలో మంత్రులు మేరుగ నాగార్జున, ఉషశ్రీ చరణ్ అడ్డుతగిలారు. చైర్ అనుమతితో దీపక్ రెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎందుకు కంగారు పడుతున్నారు. నన్ను మాట్లాడకుండా అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. గాలి బుడగ పగులుతుందని భయపడుతున్నారా? అని ప్రశ్నించారు.

### దళితులపై లెక్కలేనన్ని అత్యాచారాలు!

ఈ రాష్ట్రంలో గత మూడున్నరేళ్లలో దళితులపై అరాచకాలు, దమనకాండ పెరిగిపోతున్నాయి. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ హత్యాచారానికి గురైంది. విశాఖలో డాక్టర్ సుధాకర్ జగన్ ప్రభుత్వ దాష్టీకానికి బలయ్యారు. అమరావతిలో దళితులైనే ఎస్సీ, ఎస్టీ కేసులుపెట్టారు. దళిత జడ్జి రామకృష్ణను తీవ్రంగా వేధించారు. ఇదివరకెన్నడూ లేనివిధంగా దళితులపై దాడులు కొనసాగుతున్నా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

### పథకాలకు అర్హులు ఎందరు - ఇస్తున్నది ఎంతమందికి?

రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమం అమలుచేస్తున్నామని జగన్మోహన్‌రెడ్డి ఫుల్ పేజీ ప్రకటనల్లో ఊదరగొడుతున్న ప్రచారం వాస్తవంకాదు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు అర్హులు ఎంతమంది, వాస్తవ లబ్ధిదారులు ఎందరు అనే విషయాన్ని ఇప్పుడు నేను సభ ముందు ఉంచుతున్నాను. నాయిబ్రాహ్మణులు 5.5 లక్షల మంది ఉంటే 38వేల మందికి, రజకులు 15 లక్షల మంది ఉంటే 82,347మందికి, టైలర్లు 13 లక్షల మంది ఉంటే 1.25 లక్షల మందికి, మత్స్యకారులు 20లక్షలమంది ఉంటే 1.09వేలమందికి, నేతన్నలు 3.5లక్షలమంది ఉంటే 81వేల మందికి, వాహనమిత్రకు అర్హులైన వారు 8.6లక్షలమంది ఉంటే 1.67 లక్షల మందికి, చేయూత పథకం కింద అర్హులు 98లక్షల మంది ఉంటే 24లక్షలమందికి, ఆసరా పథకం అర్హులు 1.03 కోట్ల మంది ఉంటే 78లక్షల మందికి, విద్యాదీవెనలో 16లక్షల మందికిగాను 11 లక్షల మందికి, అమ్మఒడి అర్హులు 80లక్షలు ఉంటే 42లక్షల మందికి, రైతు భరోసా కింద 68లక్షల మందికి గాను 45లక్షలమందికి, కాపునేస్తం పథకానికి 24లక్షల మందికిగాను 2.32లక్షల మందికి మాత్రమే ఆయా పథకాలు అందిస్తున్నారని దీపక్‌రెడ్డి గణాంకాలతో సహా సభ ముందుంచారు.

### సైంధవుల్లా వైసిపి మంత్రుల అడ్డగింత!

దీంతో బిసి సంక్షేమ మంత్రి తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ నేతన నేస్తం గురించి మాట్లాడే అర్హత టిడిపికి లేదన్నారు. దీనిపై తెలుగుదేశం సభ్యులు లోకేష్ తీవ్ర అభ్యంతరం చెబుతూ సభలో తమను మాట్లడవద్దని చెప్పడానికి ఆయనెవరంటూ చైర్‌తో వాగ్వివాదానికి దిగారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు అమలుచేసిన 72పథకాలను ఈ ప్రభుత్వం రద్దుచేసింది. ఎన్నికల సమయంలో రద్దు చేస్తామని ఎందుకు చెప్పలేదు? రద్దుచేస్తామని చెప్పి ఉంటే ఆయా వర్గాలు ఓట్లువేసేవారు కాదు. ఈ సమాచారం ఎక్కడిదని వైసిపి మంత్రులు ప్రశ్నించగా తమకు సాక్షి యాడ్ ద్వారా, ఆర్‌టిఐ ద్వారా, వివిధ సందర్భాల్లో వైసిపి మంత్రులు ఇచ్చిన ప్రెస్ క్లిప్పింగ్‌ల ద్వారా సేకరించామని దీపక్‌రెడ్డి బదులిచ్చారు. అధికారికమైన సమాచారాన్ని మాత్రమే సభ ముందుంచాలంటూ మండలి చైర్మన్ ఆదేశించారు. చివరకు మంత్రుల అడ్డంకుల నడుమ దీపక్‌రెడ్డి ప్రసంగాన్ని కొనసాగిస్తూ... అధ్యక్షా.. ఇది లాస్ట్ బాల్, ఈ దెబ్బకు వైసిపి సంక్షేమం బుడగ బద్దలవుతుంది, ప్రభుత్వం సంక్షేమం పేరుతో ఒకరూపాయి పేదలకు అందిస్తూ వారి వద్దనుంచి పన్నుల భారాలు, నిత్యావసరాల ధరలు, చార్జీల పెంపుతో 3రూపాయలు ప్రజలవద్దనుంచి లాక్కుంటోంది. ఇదే జగన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమం వెనుక ఉన్న అసలు రహస్యమంటూ దీపక్‌రెడ్డి తమ ప్రసంగాన్ని ముగించారు.

# చిత్తూరులో... చంద్రన్నకు నీరాజనం



















# వైద్యరంగంపై జగన్‌రెడ్డి కనికట్టు!

**చేసేదేమీ లేక అదేపనిగా బొంకుడు ◆ వైద్య, ఆరోగ్యరంగంలో వైఫల్యాలు ◆ అసెంబ్లీలో సిఎం అబద్ధాలు - అసలు నిజాలు**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మూడేళ్ల విధ్వంస పాలనలో వైద్యరంగాన్ని పూర్తిగా పడకేయించారు. జగన్‌రెడ్డి ఏలుబడిలో వైద్య,ఆరోగ్య రంగానికి సుస్తీ చేసింది. ఒక వైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేక ఆసుపత్రుల ఆవరణలో ఆపరేషన్లు చేసే దుస్థితికి దిగజారింది. మరోవైపు విషజ్వరాలు సోకి ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. వైద్య, ఆరోగ్యరంగంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పదేపదే అబద్ధాలను వల్లెవేస్తూ కాలక్షేపం చేస్తున్నారు. వైద్య,ఆరోగ్య శాఖామంత్రి విడదల రజనీ మాట్లాడుతూ ఆరోగ్య రంగం బ్రహ్మాండంగా ఉందని చెప్పడం సిగ్గుచేటు. నిజంగా చేసిన అభివృద్ధిపై వారికి చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు సిద్ధంకావాలి.అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఆడిన అబద్ధాలు, అసలు నిజాలను ప్రజల ముందుంచుతున్నాం.

## ఎన్ని ఉద్యోగాలిచ్చారు?

మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో వైద్యరంగంలో 40 వేల ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. (20.09. 2022) 2021లో ముఖ్యమంత్రి విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో వైద్య రంగంలో 13,987 ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏది నిజం ముఖ్యమంత్రి గారు?

## జగన్ రెడ్డి పాలనలో వైఫల్యాలివీ!

- ఆరోగ్య రంగం పనితీరులో 2వ స్థానం నుంచి 4వ స్థానానికి, పనితీరు పెరుగుదలలో 2వ స్థానం నుంచి 10వ స్థానానికి రాష్ట్రాన్ని దిగజార్చారు.
- కొవిడ్ మొదటి దశ నుంచి ఇప్పటి వరకూ ఆరోగ్య శాఖలో రూ.2,480 కోట్లకు పైగా బిల్లుల బకాయి లుండటంతో కాంట్రాక్టర్లు ముందుకు రాక జిల్లాల్లో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.
- కోవిడ్ సమయంలో ఆహారం సరఫరా చేసిన కాంట్రాక్టర్లుకు సైతం బిల్లులు చెల్లించకపోవడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.
- కొవిడ్ కిట్స్ సరఫరా దారులకు రూ.300 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లలో రూ.70 కోట్లు బొక్కేశారు.
- వైద్య పరికరాలు సరఫరాకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో ఏఐఎంఈడీ ఏకంగా ఏపీకి రెడ్ నోటీస్ ఇచ్చింది. కాంట్రాక్టర్లు ఎవరూ పరికరాలు పంపిణీ చేయొద్దని సూచించారు.
- 108 అంబులెన్స్‌ల నిర్వహణలో రూ. 307 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు.
- పీహెచ్ సీల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.2500 కోట్లకు పైగా కేటాయించి పైసా ఖర్చు చేయలేదు.
- వివిధ పథకాల అమలు కోసం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా కేంద్రం కేటాయించిన రూ. 7,200 కోట్లకు పైగా నిధులను రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేశామంటూ చెబుతున్నారుగాని ఎక్కడాఒక్క ప్రభుత్వాసుపత్రుల్లోకనీసం మౌలికసదుపాయాలు లేవు.
- ప్రతి పేదవాడికి అండగా నిలిచిన చంద్రన్న బీమా నిలిపివేశారు. లక్షలాది దరఖాస్తుల్ని రద్దు చేశారు. కోట్ల రూపాయిల బిల్లులు పెండింగ్ లో పెట్టారు.
- కరోనాతో ప్రపంచం వణుకుతున్న సమయంలో.. పారాసిటమాల్, బ్లీచింగ్ పౌడర్ సరిపోతుందని ప్రకటించడం ద్వారా ప్రజారోగ్యంపట్ల తన చిత్తశుద్ధిని జగన్‌రెడ్డి బయటపెట్టారు.
- వైద్యులు, సిబ్బందికి వేధింపులు. కరోనా విపత్తులో మాస్కులు అడిగిన దళిత డాక్టర్‌ను సస్పెండ్ చేయించి చిత్ర హింసలు పెట్టించారు. చిత్తూరు లో అనితా రాణి సస్పెండ్.
- కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఫ్రంట్ లైన్ వారియర్స్ కు వేతనాలు నిలిపేయడమే కాకుండా ఉద్యోగాల నుంచి తొలగించారు.
- ఉద్దానం కిడ్నీ బాధితులను ఉద్ధరిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి వారిని నడిరోడ్డుపై వదిలేశారు.
- 2019 ఎన్నికల ప్రచారంలో వైద్యశాఖలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారు.పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న 2 వేల మంది సిబ్బందిని నిర్దాక్షిణ్యంగా ఉద్యోగాల నుంచి తొలగించారు.
- ఆరోగ్యశ్రీని అనారోగ్యం పాలు చేశారు. వైద్యం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్య శ్రీ వర్తింప చేస్తామని, 1200 వందలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీ కిందకు తెచ్చామని చెప్పి ఎంత మందికి వైద్యం అందించారంటే మంత్రులు నీళ్లు నములుతున్నారు. రూ.600 కోట్లకు పైబడి ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నా రూపాయి క్లియర్ చేయడం లేదు. ఆరోగ్యశ్రీ సాకుతో ముఖ్యమంత్రి సహాయనిధికి బ్రేక్ వేశారు.
- 16 మెడికల్ కాలేజీలు, 16 మెడికల్ హబ్‌లు ఏర్పాటు చేస్తామంటూ మూడేళ్లుగా ఊదరగొడుతూనే ఉన్నారు. ఆపనులు ఎప్పుడు మొదలవుతాయో, ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి.




**రాష్ట్రంలో సరైన వైద్యానికీ దిక్కులేదు!**

### సర్కారు తీరుపై హైకోర్టు ఆగ్రహం

డబ్బులున్న వాళ్లు హైదరాబాద్‌కు వెళ్తున్నారు.. సామాన్యుల సంగతి ఏమిటి?

రిటైర్‌మెంట్ తర్వాత మీరెక్కడికిపోతారు.. మరి రాష్ట్రంలోనే ఉండే ప్రజల పరిస్థితి?

| Name of the Department | Funds allocation (Rs in Crores) | Expenditure (as per CFMS portal) | Year |
|---|---|---|---|
| DPH&FW, A.P. | 1500.00 | Nil | 2019-20 |
| | 500.00 | 239016931.00 | 2020-21 |
| | 500.00 | Nil | 2021-22 |

This is for favour of information

Yours faithfully

Director of Public Health & Family Welfare

AIMED
CAUTION RED NOTICE
Warning to all Members not to bid / supply in future to APMSIDC (Andhra Pradesh Medical Services & Infrastructure Development Corporation) directly or through their Distributors without 100% advance payment terms as many of our Members had supplied to APMSIDC and their payments are on hold since last 4-5 years.
Any sales done are at your own financial risk after this Red listing.

# విద్యా వ్యవస్థ పటిష్టం దిశగా టీడీపీ అడుగులు – నిర్వీర్యం దిశగా వైసీపీ అడుగులు

| అంశం | టీడీపీ (5 ఏళ్లల్లో) | వైసీపీ (3 ఏళ్లల్లో) |
|---|---|---|
| నీతి ఆయోగ్ ప్రకటించిన ఎస్.డి.జి ర్యాంకింగ్స్‌లో "స్కూల్ ఎడ్యుకేషన్ క్వాలిటీ ఇండెక్స్" | ఏపీ 3 స్థానంలో ఉంది | 19వ స్థానం |
| పదవ తరగతి ఫలితాలు | 93.63 శాతం | 64.02 శాతం |
| ఉపాధ్యాయుల నియామకం | 2014-19 మధ్య 2 డీఎస్సీల ద్వారా 17వేల మంది నియామకం. 1994 - 2004 మధ్య 5 డీఎసీల ద్వారా లక్షా 50వేల మంది నియామకం | మెగా డీఎస్సీ నిర్వహిస్తానని మేనిఫెస్టోలో హామీ నిచ్చి ఒక్క డీఎస్సీ కూడా జరపలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం 50వలే ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. |
| స్కూళ్ల విలీనం | వేల పాఠశాలలు కొత్తగా ఏర్పాటు | 11వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడనున్నాయి. |
| ఫీజ్ రీయంబర్స్ మెంట్ | 16 లక్షల మంది విద్యార్థులకు అమలు | 11 లక్షల మందికి మాత్రమే అమలు |
| మధ్యాహ్నం భోజన పథకం | 45,528 పాఠశాలల్లో 35 లక్షల మంది విద్యార్థులు | ఇంటర్ విద్యార్థులకు పథకం రద్దు - బకాయిలు పెండింగ్ పెట్టడంతో అర్థాకలితో విద్యార్థులు |
| ఎయిడెడ్ విద్యా వ్యవస్థ | పటిష్టానికి కృషి | భూములు దోచేందుకు నిర్వీర్యం |
| విదేశీ విద్య | 4,528 మందికి రూ.378 కోట్లు సాయం | రద్దు |
| నిరుద్యోగ భృతి | 6 లక్షల మందికి అందజేత | రద్దు |
| ఎన్టీఆర్ విద్యోన్నతి (ఫ్రీ కోచింగ్) | 9,000 మంది విద్యార్థులకు రూ.142 కోట్ల సాయం | రద్దు |
| ఐదేళ్లల్లో విద్యా వ్యవస్థకు చేసిన వ్యయం | రూ.85,670 కోట్లు | రూ.65,153.92 కోట్లు |
| ఐదేళ్ల బడ్జెట్ లో విద్యకు చేసిన వ్యయం శాతం | 12.5 శాతం | 9.1 శాతం |
| పాఠశాలల్లో మౌలిక సదుపాయా కల్పన | రూ.4,848 కోట్లు | నాడు నేడు పేరుతో రూ.16వేల కోట్ల దోపిడీకి కుట్ర |
| ఫైబర్ గ్రిడ్ | 7500 పాఠశాలల్లో | లేవు |
| మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతులు | 40, 665 పాఠశాలల్లో | నాడు నేడు పేరుతో దోపిడి |
| బాలికలకు సైకిళ్ల పంపిణీ | రూ.160 కోట్లతో 1,87,318 సైకిళ్ల పంపిణీ - 2018-19లో 3,81,142 పంపిణీకి ప్రణాళికలు | రద్దు - సైకిళ్లు తుప్పు పట్టించారు |
| అదనపు తరగతి గదుల నిర్మాణం | 33,145 | దాదాపు 3వేల ప్రాథమిక పాఠశాలలు తొలగింపు |
| ఐఐటీ, ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థలు | 11జాతీయ సంస్థలకు 2,912 ఎకరాలు కేటాయింపు | పట్టించుకోవడం లేదు |
| పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం | 21,249 | లేవు |
| విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల పోస్టింగ్ | 1,385 | లేవు |
| 11 విశ్వవిద్యాలయాలకు వీసీలు | 9 మంది వీసీల నియామకం | జగన్ రెడ్డి వర్గానికి ప్రాధాన్యం |
| స్కాలర్ షిప్ లు (అమ్మ ఒడి) | 71 లక్షల మందికి అమలు | రద్దు - అమ్మ ఒడి పేరుతో 84 లక్షలకు గాను కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు అమలు ఈ ఏడాది ఎగనామం - 3 ఏళ్లల్లో రూ.19వేల కోట్లిచ్చి నాన్న బుద్ధితో రూ.66వేల కోట్లు మద్యం అమ్మాడు |
| బెస్ట్ అవైలబుల్ స్కూల్ | ప్రాధాన్యం | రద్దు |
| మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు | డైట్ చార్జీలు నెలకు రూ.1,450 (10 నెలలు X1,450 = 14,500 + కాస్మోటిక్స్ 5,000 మొత్తం ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి 19,500 లబ్ధి - ఇంట్లో ప్రతి ఒక్క విద్యార్థికి అందేవి | ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ చదివే వారికి రూ.15 వేలు, డిగ్రీ/పీజీ విద్యార్థు లకు రూ.20 వేలు చెల్లిస్తారు. కాస్మొటిక్ చార్జీలు రద్దు |

# వైద్య రంగం పటిష్టం దిశగా టీడీపీ అడుగులు - నిర్వీర్యం దిశగా వైసీపీ అడుగులు

| అంశం | టీడీపీ (5 ఏళ్లల్లో) | వైసీపీ (3 ఏళ్లల్లో) |
|---|---|---|
| ఎన్టీఆర్ వైద్య సేవ/ ఆరోగ్య శ్రీ | రూ5,330కోట్లు, కోటి 30 లక్షల మందికి లబ్ధి | 2022 మే నాటికి 18 లక్షల 72 వేల మందికి లబ్ధి |
| సీఎంఆర్ఎఫ్ | రూ. 1,523 కోట్లు, 2,23,211 లబ్ధి | రూ.429 కోట్లు 70,902 లబ్ధి |
| మెడికల్ కాలేజీలు | ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్. ఉమ్మడి ఏపీలో 23 జిల్లాలకు 23 మెడికల్ కాలేజీలు. | 17మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామంటూ మూడున్నరేళ్లుగా ప్రచార ఆర్భాటం |
| కరోనా సేవలు | ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా జిల్లాలకు ఆహార సరఫరా, 4 ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు | సరైన వైద్య సేవలు అందించకపోవడంతో 47,228 మంది ప్రాణాలు కోల్పోయారు. తిరుపతిలో సకాలంలో ఆక్సిజన్ సరఫరా చేయక 35మంది ప్రాణాలు పోగొట్టారు. కరోనా మృతుల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఎస్డీఆర్ ఎఫ్ నిధులు రూ. 1100 కోట్లు దారి మళ్లించారు. |
| 108 | 24/7 సేవలు | 307కోట్లు దోపిడి, విజయసాయిరెడ్డి అల్లుడికి కట్టబెట్టారు. |
| 104 | పేదలకు సకాలంలో వైద్యం | అందని జీతాలు, పెండింగ్ జీతాలపై సిబ్బంది ఆందోళన |
| మెడ్ టెక్ జోన్ | వైద్య పరికరాల తయారీ, కోవిడ్ సమయంలో అందుకున్నాయి. | సమర్థవంతంగా వినియోగించుకోలేకపోతున్నారు. |
| దోమలపై దండయాత్ర | 9 రకాల వ్యాధులు అరికట్టడమే లక్ష్యం | పట్టించుకోకపోవడంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. |
| తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ | 7,19,512 మందికి లబ్ధి | నిర్వీర్యం |
| ఎన్.టి.ఆర్. బేబి కిట్స్ | 6,91,481 మందికి పంపిణీ | రద్దు |
| చంద్రన్న సంచార చికిత్స | 292 మెడికల్ యూనిట్లు | రద్దు |
| డయాలసిస్ కేంద్రాలు | 14 కేంద్రాలు ఏర్పాటు | కొత్తగా ఒకటి లేదు |
| డయాలసిస్ రోగులకు ఫించన్ | రూ.2,500 1,09,601 మందికి (ప్రతి నెల) | అస్తవ్యస్థం |
| ముఖ్యమంత్ర ఆరోగ్య కేంద్రాలు | 75,76,281 (ఓపీ) | పని చేయడం లేదు |
| మహాప్రస్థానం | 53 వాహనాలు, మట్టి ఖర్చులకు రూ.5వేలు | నిలిపివేత |
| ఆసుపత్రుల పారిశుధ్యం | 115 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు | అస్థవ్యస్థం |
| ఫీడర్ అంబులెన్స్లు | గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు, స్కూటర్ అంబులెన్సన్ లు 177 ఏర్పాటు | షెడ్డుకే పరిమితం |
| బాలామృతం (చిన్నారుల పోషణ) | రూ.435 కోట్లు - 14, 58,000 లబ్ధి | రద్దు |
| అన్న అమృత హస్తం (గర్భిణీలకు పోషకాహారం) | 28లక్షల మందికి లబ్ధి | రద్దు |



# వర్ల కుమార్ రాజాకు టిడి జనార్ధన్ పరామర్శ

విజయవాడ: టిడిపి కార్యకర్తపై వైసిపి మాజీ మంత్రి కొడాలి నాని పిఎ లక్ష్మోజీ దాష్టీకానికి నిరసనగా నిరాహారదీక్ష చేపట్టిన టీడీపీ పామర్రు ఇన్ఛార్జి వర్ల కుమార రాజాను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్ మంగళవారం పరామర్శించారు. విజయవాడ రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుమార్ రాజా ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసిన జనార్దన్... అధికారపార్టీ జులుంపై పోరాటం కొనసాగించాలని పార్టీ యావత్తు మీకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మూడు రోజులు నిరాహార దీక్ష చేయగా, పోలీసులు భగ్నం చేసిన విషయం విదితమే.

జాతీయం
NATIONAL NEWS

# ప్రణాళికాబద్ధంగా దేశాభివృద్ధి

## బీజేపీ మేయర్లనుద్దేశించి ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: దేశాభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో మంగళవారం జరిగిన బీజేపీ మేయర్లు, డిప్యూటీ మేయర్ల మండలి సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ఆన్‌లైన్‌లో ప్రసంగించారు. అభివృద్ధిలో అందరినీ భాగస్వాముల్ని చేయాలని పిలుపు ఇచ్చారు. "అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి కృషి" అనేది బీజేపీ నినాదం అని చెప్పారు. బీజేపీని యావత్తు దేశం విశ్వసిస్తోందన్నారు. క్షేత్రస్థాయి నుంచి కృషి చేయవలసిన కర్తవ్యం, బాధ్యత మేయర్లం దరిపై ఉందని చెప్పారు. స్వాతంత్ర్య అమృతోత్సవ కాలంలో రాబోయే 25 ఏళ్ళలో పట్టణాభివృద్ధికి రోడ్ మ్యాప్ రూపొందించడంలో మేయర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ మేయర్‌గానే తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. మెరుగైన భారత దేశం కోసం, దాని అభివృద్ధి కోసం ఆయన అడుగు జాడల్లో నడవాలని మేయర్లకు పిలుపునిచ్చారు. అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వాలతో తన ప్రభుత్వాన్ని పోల్చి చెప్పారు.

### 775 కిలోమీటర్లకు విస్తరించిన మెట్రో నెట్‌వర్క్

2014 వరకు దేశంలో మెట్రో నెట్‌వర్క్ 250 కిలోమీటర్లు మాత్రమే ఉండేదని, నేడు ఈ నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా 775 కిలోమీటర్లకు విస్తరించినట్లు వివరించారు. టైర్-2, టైర్-3 నగరాలు ఇప్పుడు ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతాల్లో పారిశ్రామికవాడలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలన్నారు. డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్స్‌ను ఉపయోగించడంలో చిన్న వ్యాపారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఇటువంటి అంశాల్లో మేయర్లు చొరవ తీసుకోవాలని మోదీ చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీకి చెందిన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, బీజేపీ



# అసెంబ్లీలో కట్టుకథలు చెబుతున్న జగన్‌రెడ్డి

## ఎంపీ రఘురామ కృష్ణంరాజు

ఢిల్లీ: ఏపీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కట్టుకథలు చెప్తున్నారని వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. ఢిల్లీలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఇప్పు డు నిరుద్యోగులు ఆందోళనకు దిగారని చెప్పా రు. సర్వేలన్నీ వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నాయని, 30,40 సీట్లకు మించి వచ్చేలాలేవన్నారు. శాసన సభలో విపక్షాలు ఆందోళన చేస్తే గెంటేయడానికి మంచి స్పీకర్ ఉన్నా రని ఎద్దేశా చేశారు. సీఎం జగన్ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో అని కొందరిని అడిగానని.. పిట్టలదొర(ముఖ్యమంత్రి) మాటలు ఎవరు నమ్ముతారని అంటున్నట్లు తెలి పారు. పోలీసులు, టీచర్ల నియామకాలు జరగ డంలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయలేదని చెప్పారు. కీయా పరిశ్రమ, అపోలో టైర్స్ చంద్రబాబునాయుడు హయాంలో వచ్చినవేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా పరిశ్రమలు తరలిపోయాయని చెప్పారు.

2019లో జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడున్నర ఏళ్ల నుంచి ఫైనాన్స్ కమిషన్ లేదని విమర్శించారు. రాజధానిపై సీఎం జగన్ గతంలో చిలకపలుకులు పలికారన్నారు. రాజధానిలో ఇల్లు కట్టుకున్నాని, హైదరాబాద్‌ను మించిన రాజధాని నిర్మిస్తామని గతంలో జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా రఘురామ కృష్ణం రాజు గుర్తు చేశారు.

# కేజ్రీవాల్‌పై 30 మంది మాజీ ఐపీఎస్ అధికారులు రాష్ట్రపతికి ఫిర్యాదు



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవిండ్ కేజ్రీవాల్(పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించారని దాదాపు 30దమంది మాజీ ఐపీఎస్ అధికారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఫిర్యాదు చేశారు. గుజరాత్ శాసనసభకు త్వరలో జరగనున్న ఎన్నికల ప్రచారం కోసం వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు గుజరాత్ వస్తున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆప్ ప్రచారం నిమిత్తం ఇటీవల అహ్మదాబాద్ వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ఆయన ఒక ఆటోడ్రైవర్ ఇంటికి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్‌లో డిన్నర్‌కు వెళ్లాలనుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, భద్రత కోసం ఆయన వెంట వెళ్లేందుకు పోలీసు అధికారులు సిద్ధపడినట్లు తెలిపారు. అయితే, కేజ్రీవాల్ వారి సూచనలు పెడచెవిని పెట్టారన్నారు. అంతేకాకుండా, ఆయన రక్షణకోసం వెళ్లిన పోలీసులను అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రవీణ్ దీక్షిత్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు కేవలం గుజరాత్ పోలీసులను మాత్రమే కాకుండా యావద్దేశ పోలీసులను తక్కువ చేసి మాట్లాడినట్లు భావించవలసి ఉంటుందన్నారు. దేశంలోని పోలీసు వ్యవస్థను బలహీనపరచే వ్యాఖ్యలు మునుముందు ఎవరూ చేయకుండా కేజ్రీ వాల్‌ను నిలువరించేందుకు తగిన జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రవీణ్ దీక్షిత్ కోరారు.

# కేంద్ర మంత్రి నారాయణ రాణేకు రూ.10 లక్షల జరిమానా

## అక్రమ నిర్మాణం కూల్చివేయమని ముంబై హైకోర్టు ఆదేశం

ముంబై: అక్రమ నిర్మాణం చేసినందుకు కేంద్ర మంత్రి నారాయణ రాణేకు ముంబై హై కోర్టు రూ.10 లక్షల జరిమానా విధించింది. జూహూ ప్రాంతంలోని ఆయన భవనంలోకి కొంతభాగాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని, దానిని కూల్చివేయాలని కూడా ముంబై మున్సిపాల్టీని హైకోర్టు ఆదేశించింది. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్, కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనలు ఉల్లంఘించినట్లు మంత్రిపై ఆరోపణలు ఉన్నాయి. జస్టిస్ ఆర్డీ ధనూకా, కమల్ ఖాతాలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. నిర్మాణం క్రమబద్ధీకరణకు రాణే కుటుంబం పెట్టుకున్న దరఖాస్తుకు అనుమతి ఇవ్వవద్ద నిబృహన్ ముంబైమున్సిపల్ కార్పొరేషన్‌ను కోర్టు ఆదేశించింది. అక్రమ నిర్మాణాన్ని రెండు వారాల్లో కూల్చివేయాలని కోర్టు ఆదేశించింది.

# అంతర్జాతీయం
# INTERNATIONAL NEWS



ఎలిజబెత్‌కు నివాళులర్పించిన బొకేలతో

## పార్కుల్లో మొక్కలు నాటే ప్రాజెక్టు

లండన్: క్వీన్ ఎలిజబెత్ కోసం లండన్‌లోని పార్కుల్లో మిగిలిపోయిన పుష్పాలు సముద్రం కంపోస్ట్ చేసి, మొక్కలు నాటే ప్రాజెక్టులలో తిరిగి ఉపయోగిస్తామని నగరంలోని రాయల్ పార్క్స్ మంగళవారం తెలిపింది. బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన క్వీన్ ఎలిజిబెత్ అంత్యక్రియలు సోమ వారం ముగిసిన తర్వాత లండన్‌లోని పార్కుల్లో భారీమొత్తంలో పువ్వులు వదిలివేయబడ్డాయి.

సింహాసనంపై 70 ఏళ్ల తర్వాత 96 ఏళ్ల వయసులో సెప్టెంబర్ 8న క్వీన్ ఎలిజిబెత్ తుది శ్వాస విడిచిన విషయం విదితమే. అంత్యక్రియలు జరిగిన వారం తర్వాత వచ్చే సోమవారం పుష్ప గుచ్ఛాలను తొలగించే పని ప్రారంభమవుతుంది. శ్రేయోభిలాషులు ఇప్పటికీ నివాళులు అర్పిస్తూనే ఉంటారు. అయితే ఇప్పటికే పాడైపోయిన పూల గుత్తులను ఎప్పటికప్పుడు తొలగిస్తారు.

లండన్ లోని హైడ్ పార్క్, కెన్సింగ్టన్ గార్డెన్స్, గ్రీన్ పార్క్ వంటి ప్రసిద్ధ పచ్చని ప్రదేశాలు లండన్ లో ఉన్నాయి, ఇది ప్రధాన పుష్ప నివాళి ప్రదేశం. ఈ కంపోస్ట్ పార్కుల్లోని ల్యాండ్‌స్కేపింగ్ ప్రాజెక్టులు, పొదల్లో ఉపయోగించబడుతుంది. "గ్రీన్ పార్క్ ఫ్లోరల్ ట్రిబ్యూట్ గార్డెన్‌లో భారీ సంఖ్యలో పుష్పాలతో నివాళులర్పించడం ప్రస్తుతానికి మా ప్రాధాన్యత" అని రాయల్ పార్క్స్ ప్రతినిధి తెలిపారు. "మేము మిగిలి ఉన్న ఏవైనా టెడ్డీలై కళాఖండాలను నిల్వ చేస్తాము. విచక్షణ, సున్నితత్వంతో రాబోయే కొద్ది నెలల్లో మేము వారితో ఏమి చేయాలో అంగీకరించడానికి మా భాగస్వాములతో కలిసి పని చేస్తాము." అని చెప్పారు.



ఆక్రమిత ప్రాంతాల అధికార విలీనానికి

# రష్యా ప్రజాభిప్రాయ సేకరణ

## అధికారిక విలీనానికి రష్యా శ్రీకారం

మాస్కో: ఆక్రమిత ఉక్రేనియన్ ప్రాంతాలను అధికారికంగా విలీనం చేసుకోవడానికి రష్యా వ్యూహరచన చేసింది. పశ్చిమ దేశాలతో మాస్కో ప్రతిష్టంభనను ఇది తీవ్రతరం చేసే చర్యగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈశాన్య ఉక్రెయిన్‌లో తిరోగమనాన్ని చవిచూసిన తర్వాత రష్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

తూర్పు ఉక్రెయిన్‌లోని రెండు రష్యా-నియంత్రిత ప్రాంతాలు ఈ వారం చివరిలో రష్యాలో చేరడంపై ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలని యోచిస్తున్నట్లు రష్యన్ వర్గాలు ప్రకటించాయి. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మిత్రుడు ఒకరు మాస్కోకు అనుకూలంగా భౌగోళిక, రాజకీయ దృశ్యాన్ని మార్చే పనిలో ఉన్నట్లు తెలిపాయి.

రష్యా మద్దతుగల స్వయం ప్రకటిత లుహాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్ (%ుూ=%) , పొరుగున ఉన్న డొనెట్స్క్ పీపుల్స్ రిపబ్లిక్ (%ణూ=%) సెప్టెంబరు 23-27 వరకు ప్రణాళికాబద్ధమైన ప్రజాభిప్రాయ సేకరణలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పుతిన్‌ను ఉద్దేశించి సోషల్ మీడియాలో ఒక పోస్టులో డిపిఆర్ హెడ్ డెనిస్ పుషిలిన్ ఇలా రాశాడు: "సాధ్యమైనంత త్వరగా, ప్రజాభిప్రాయ సేకరణలో సానుకూల నిర్ణయం వస్తుంది. దాని గురించి మాకు ఎటువంటి సందేహం లేదు. "

మాస్కో యొక్క దళాలు దాదాపు 95% భూభాగాన్ని నియంత్రిస్తున్న దక్షిణ ఖెర్సన్ ప్రాంతంలో రష్యా-వ్యవస్థాపించిన అధికారులు కూడా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఉక్రెయిన్‌లోని జపోరిజియా ప్రాంతంలోని రష్యా అనుకూల అధికారులు దీనిని అనుసరించాలని భావిస్తున్నారు.

ఉక్రెయిన్, యునైటెడ్ స్టేట్స్ ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణలు చట్టవిరుద్ధమైన బూటకమని తీవ్రంగా ఖండిస్తున్నాయి. దీనిని గుర్తించబోమని స్పష్టం చేశాయి.

రష్యాలోని దిగువ సభ, రష్యా స్టేట్ డూమా అధిపతి వ్యాచెస్లావ్ వోలోడిన్, రష్యాలో చేరే రెండు ప్రాంతాలు అలా ఓటు వేస్తే తన ఛాంబర్ మద్దతు ఇస్తుందని చెప్పారు.

వాషింగ్టన్, పశ్చిమ దేశాలు ఇప్పటివరకు ఉక్రెయిన్‌కు రష్యా భూభాగాన్ని షెల్ చేయడానికి ఉపయోగించే ఆయుధాలను సరఫరా చేయకుండా జాగ్రత్తపడ్డాయి. ఉక్రేనియన్ దళాలు లుహాన్స్క్‌ను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు, రష్యా, రష్యా మద్దతు గల దళాలు డొనెట్స్క్ ప్రాంతంలో 60% మాత్రమే నియంత్రణలో ఉన్నందున ప్రజాభిప్రాయ సేకరణలు ఎలా నిర్వహించబడతాయని పశ్చిమదేశాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిర్వహించవచ్చని రష్యా అనుకూల అధికారులు గతంలో చెప్పారు.

## ఆక్రమణదారలు భయపడుతున్నారు!

"ఆక్రమణదారులు స్పష్టంగా భయాందోళనలో ఉన్నారు" అని ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ సోమవారం ఆలస్యంగా చేసిన టెలివిజన్ ప్రసంగంలో చెప్పారు. ఇప్పుడు మేము రష్యా నుంచి విముక్తి పొందిన ప్రాంతాలలో "వేగం"పై దృష్టి సారించినట్లు చెప్పాడు.

"మా దళాలు వేగంగా కదులుతూ సాధారణ జీవితాన్ని పునరుద్ధరించడంపై దృష్టి సారించాయని " జెలెన్స్కీ చెప్పారు.

### జగన్ పాలనలో 3 నుంచి 19వ స్థానానికి

# దిగజారిన విద్యారంగం

- చంద్రబాబు హయాంలో మెరుగుపడిన విద్యావ్యవస్థ అని నీతిఆయోగ్ నివేదిక
- టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**అమరావతి:** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హయాంలో రాష్ట్రంలో 3వ స్థానంలో ఉన్న విద్యారంగం జగన్ పాలనలో 19వ స్థానానికి దిగజారిందని తెలుగుదేశం ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చెప్పారు. శాసనసభ ప్రాంగణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2018-19 చంద్రబాబు పాలనలో నాణ్యమైన విద్య అందించడంలో ఏపీ 3వ స్థానంలో ఉందని నీతిఆయోగ్ ఎస్.డి.జి. నివేదికలో పేర్కొందని తెలిపారు. 2020-21లో జగన్‌రెడ్డి పాలనలో 19వ స్థానానికి పడిపోయిందని చెప్పారు. ఏపీ స్థానం ఎందుకు దిగజారిపోయిందో సీఎం సమాధానం చెబితే బాగుండేదన్నారు. జగన్ దృష్టిలో విద్య అనేది మిథ్య అని తెలిపారు. అసెంబ్లీలో ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలపై ఎందుకు జగన్ మాట్లాడలేదని ప్రశ్నించారు. నిజంగా ఏపీలో నాణ్యమైన విద్యఅందితే ఫలితాలు బాగుండేవికదా అని అన్నారు. చంద్రబాబు పాలనలో 2018లో పదోతరగతి ఉత్తీర్ణత శాతం 94.80గా ఉందని, జగన్ పాలనలో 2022లో అది 67.26 శాతానికి కుప్పకూలిందని వివరించారు. ప్రభుత్వం దీనికి కరోనాను సాకుగా చూపడం హాస్యాస్పదమన్నారు. కరోనా సమయంలో పొరుగు రాష్ట్రాలు తెలంగాణలో 90శాతం, తమిళనాడులో 90.07 శాతం, కర్ణాటకలో 85.63శాతం, కేరళలో 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ఏపీలో విద్యా ప్రమాణాలు కుప్పకూలి పోయాయనడానికి 2022 ఫలితాలే నిదర్శనమన్నారు.

### టీచర్ల పోస్టుల భర్తీపై ఆసక్తిలేని జగన్ ప్రభుత్వం

ఏపీలో టీచర్ల పోస్టుల భర్తీపై ప్రభుత్వానికి ఏ మాత్రం ఆసక్తిలేదని చెప్పారు. పాదయాత్రలో మెగా డీఎస్సీ ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీచేయలేదని విమర్శించారు. చంద్రబాబు హయాంలో 7సార్లు డీఎస్సీలు వేసి 2.70 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. వైసీపీ అధి కారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో మెగా డీఎస్సీ ఎందుకు ఇవ్వలేక పోయారో జగన్ అసెంబ్లీలో చెబితే బాగుండేదన్నారు.

జగన్మోహన్‌రెడ్డి శాసనసభలో విద్య-వైద్యంపై అసత్యాలు మాట్లాడారని మండి పడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చాక విద్య-వైద్యం అందని ద్రాక్షలా తయారైందన్నారు. 1160 ప్రభుత్వ పాఠశాలల్లో రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు పెట్టడంపై హైకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదని చెప్పారు.



### సీపీఎస్ రద్దుచేస్తానని మోసం

సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మూడున్నరేళ్లు అయ్యాక కుదరదని చెప్పడం మోసం చేయడమేనన్నారు. సీపీఎస్ రద్దు హామీ నెరవేర్చాలని అడిగిన టీచర్లు, ఉద్యోగులపై ఉక్కుపాదం మోపి అణిచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను విద్యార్థుల కోసం కాకుండా మద్యం దుకాణాల వద్ద విధులప్పగించిన విజువల్స్ అసెంబ్లీలో ప్రదర్శిస్తే బాగుండేదన్నారు. బాత్‌రూమ్‌ల ఫోటోలు తీయాలని ఉపాధ్యాయులకు విధులు అప్పగించడం దారుణమని విమర్శించారు. ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా అసెంబ్లీని నడిపిస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న ప్రతిపక్షం గొంతు నొక్కి, పదే పదే సస్పెండ్ చేస్తున్నారని మండిపడ్డారు.

### విలీనం పేరుతో 11వేల పాఠశాలలు మూత

పాఠశాలల విలీనం వల్ల 11వేల పాఠశాలలు మూతపడిన విషయం అసెంబ్లీలో చెబితే ప్రజలకు అర్థమయ్యేదన్నారు. 3,4,5 తరగతి విద్యార్థులను హైస్కూల్‌లో విలీనం చేయడం వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని చెప్పారు. 1, 2 తరగతులను అంగన్వాడీల్లో విలీనం చేసేసి ప్రాథమిక పాఠశాలలను మూసేయడానికి ప్రభుత్వం కుట్రపన్నుతోందన్నారు. ప్రాథమిక విద్య హక్కుపై ప్రభుత్వం దాడి చేస్తోందని చెప్పారు. నాడు-నేడు పథకంలో ఒక్కో పాఠశాలపై పెట్టిన రూ.15-50లక్షల ఖర్చు పైపై మెరుగులు దిద్ది కమీషన్లు తీసు కోవడం కోసమేనని విమర్శించారు. నాడు-నేడుతో ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి కిలో మీటరుకి ఒక పాఠశాల ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. టీచర్ల పోస్టులను భర్తీ చేయలేక పాఠశాలల విలీనం తెచ్చారని చెప్పారు. జాతీయ విద్యావిధానాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలే అమలు చేయడం లేదని, జగన్మోహన్‌రెడ్డి ఎందుకు అంత అత్యుత్సాహంతో అమలు చేస్తున్నారో చెప్పాలన్నారు. విదేశీ విద్యను రాష్ట్రానికి దూరం చేశారని, వైఎస్ తెచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని టీడీపీ ప్రభుత్వం అమలు చేసిందని, జగన్ రద్దు చేశారని చెప్పారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యానికి
## 47,200 మంది బలి

కరోనా సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి 47,200 మంది ప్రాణాలొదిలినట్లు చెప్పారు. కోవిడ్ బాధితులకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుండి అందలేదన్నారు. చంద్రన్న బీమా ఉంటే కనీసం రూ.5 లక్షలు అందేవన్నారు.

రాష్ట్రంలో డయాలసిస్ కేంద్రాలు రోగులకు తగిన సంఖ్యలో లేవని చెప్పారు. అర్ధరాత్రి వరకు డయాల సిస్ రోగులు వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నా రు. సీఎం ఫేక్ బటన్ నొక్కి ప్రారంభించిన 16 మెడి కల్ కాలేజీలు శిలాఫలకాలకే పరిమితం అయ్యాయని తెలిపారు. ఒక కాలేజీ పూర్తవ్వాలంటే రూ.500 కోట్లు ఖర్చవుతుందని, బడ్జెట్‌లో కేవలం రూ.300 కోట్లు పెట్టడం హాస్యాస్పదమన్నారు.

పాలకొల్లు మెడికల్ కాలేజీకి వేసిన శిలాఫలకం కూడా కనబడడం లేదని చెప్పారు. మెడికల్ కాలేజీల కు భూములిచ్చిన రైతులు ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య-వైద్యంపై ప్రభుత్వం చేస్తున్న దగాను బయటపెడతామనే తమ గొంతు నొక్కి సస్పె ండ్ చేశారని మండిపడ్డారు. ప్రజాక్షేత్రంలో తమ గొంతును ఎవరూ నొక్కలేరని చెప్పారు. వైసీపీ భూటకపు విద్య-వైద్యం విధానాలను ప్రజలు పూర్తిగా అర్థం చేసుకుంటున్నారని రామానాయుడు హెచ్చరించారు.

### విద్యాదీవెన, అమ్మఒడి, వసతి దీవెన

కఠిన నిబంధనలు పెట్టి విద్యాదీవెన, అమ్మఒడి, వసతి దీవెన పథకాలు నిలిపివేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజారోగ్యం వెంటిలేటర్లపై చావుబతుకుల మధ్య లో ఉందని నీతి ఆయోగ్ రిపోర్టులే చెబుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యం 2 నుంచి 4వ స్థానానికి దిగ జారిందని, ఆరోగ్యరంగం పనితీరు మెరుగులో 2వ స్థానం నుండి 10వ స్థానానికి పడిపోయిందని వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే గ్యాంగ్ రేప్‌లు జరిగే దుస్థితి వైసీపీ పాలనలో ఉందన్నారు. టీడీపీ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అనేక మందికి లబ్దిచేకూర్చినట్లు తెలిపారు. సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం రాష్ట్రంలో కనుమరుగైందని చెప్పారు. టీడీపీ హయాంలో ఒక్క నియోజకవర్గంలోనే నెలకు 50మందికి సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించినట్లు తెలిపారు.

# వ్యవసాయాన్ని గాలికొదిలేసిన జగన్ ప్రభుత్వం

- మోటార్లకు మీటర్లు బిగించమంటే అన్నదాతకు ఉరేయడమే
- సమస్యలపై ప్రశ్నిస్తే బూతులతో ఎదురుదాడికి దిగడం హేయం
- ఆరునెలలైనా రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వడం లేదు
- రైతన్నలకు బేడీలు వేసిన అమానుష ప్రభుత్వమిది
- శాసనమండలిలో టిడిపి సభ్యుడు బిటి నాయుడు ధ్వజం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

విత్తనాల అమ్మకం నుంచి ధాన్యం కొనుగోలు వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం వ్యవసాయం గురించి, రైతుసంక్షేమం గురించి ఏ దశలోనూ పట్టించుకోకుండా గాలికొదిలేసిందని టిడిపి శాసనమండలి సభ్యులు బిటి నాయుడు ధ్వజమెత్తారు. శాసనమండలిలో వ్యవసాయంపై చర్చ సమయంలో బిటి నాయుడు రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను కళ్లకు కట్టారు. బిటి నాయుడు మాట్లాడుతూ... కొత్త బిచ్చగాళ్లకు మంత్రి పదవులిచ్చి బూతులతో ఎదురుదాడికే పరిమితమయ్యారు. దేశంలో అత్యధికంగా ఆత్మహత్యలు ఏపిలో నమోదవుతున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు లేవు. రైతు ఆత్మహత్యల్లో దేశంలో మూడస్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో మొదటిస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటికీ పాలకులు, ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు.

## అర్హులైన రైతులకు కులాలపేరుతో భరోసా కోత

రైతు భరోసా పథకానికి అర్హుల జాబితాలో పెద్దఎత్తున కోత విధించారు. 90లక్షలమంది రైతులున్నారని ప్రతిపక్షంలో ఉన్నపుడు మాట్లాడిన జగన్ రెడ్డి రైతు భరోసాని 40లక్షలకు కుదించారు. కౌలు రైతులకు న్యాయబద్ధంగా ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలు కూడా అమలుచేయకుండా సమస్యల కూపంలోకి నెట్టారు. రైతులకు కులాలు ఆపాదించి అర్హులైన లక్షలాదిమందికి రైతుభరోసా ఎగ్గొట్టారు. మూడున్నరేళ్లలో రైతురథం, భూసార పరీక్షలు, రాయితీపై ఎరువులు వంటి అనేక పథకాలు నిలిపివేసి రైతులను అప్పుల పాల్జేశారు. రాయలసీమ ప్రాంతానికి అండగా నిలబడే మైక్రో ఇరిగేషన్ ను జగన్ రెడ్డి కుప్పకూల్చారు. మూడున్నరేళ్లలో ఒక్క ఎకరాకు కూడా ఇరిగేషన్ సదుపాయం కల్పించలేదు. ధాన్యం అమ్మిన 21రోజుల్లో చెల్లింపులు చేస్తామని చెబుతున్నారు గానీ రాష్ట్రంలో ఆరునెలలైనా ధాన్యం డబ్బులు ఇవ్వని పరిస్థితి నెలకొంది. రాష్ట్రం ఎంతమంది రైతులకు 21రోజుల్లో డబ్బులు వచ్చాయి? ఎంతోమంది రైతులు ధాన్యం అమ్మినా డబ్బుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. ఆ వాస్తవాలు ప్రభుత్వానికి కన్పించడం లేదు.

## అన్నదాతలను అడుగడుగునా అవమానించారు!

రేయింబవళ్లు క్యూలో నిలబడి ప్రజారాజధాని అమరావతికి భూమిలిచ్చిన రైతులను అవహేళన చేస్తూ అవమానించారు. ఎస్సీ రైతులపై కూడా ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు పెట్టి జైలుకు పంపించారు. ఒక్క అమరావతిలోనే 2,500మందిపై కేసులు పెట్టారంటే ఈ ప్రభుత్వం ఏవిధంగా రైతులను వేధిస్తుందో తెలుస్తుంది. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని జగన్ ప్రభుత్వం అటకెక్కించింది. అయిదేళ్లలో 71శాతం పనులైతే మూడున్నరేళ్లలో చేసిన పనులు 7శాతమే. స్వలాభం కోసం కాంట్రాక్టర్ ను మార్చి ప్రాజక్టును నిర్లక్ష్యం చేశారు. పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఎన్నిసార్లు సందర్శించారు? చంద్రబాబునాయుడు 75సార్లు సందర్శిస్తే జగన్ రెడ్డి పోలవరం వైపే కన్నెత్తి చూడటం లేదు.

## మోటార్లకు మీటర్లు - అన్నదాతకు ఉరితాళ్లు

దేశం మొత్తం మోటార్లకు మీటర్లను వ్యతిరేకిస్తుంటే జగన్ ప్రభుత్వం మాత్రం అప్పులకోసం మోటార్లకు మీటర్లు బిగిస్తూ రైతులకు ఉరితాళ్లు బిగిస్తోంది. రైతులపట్ల ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో దీన్నిబట్టే అర్థమవుతోంది.

చట్టంలో కేంద్రం మార్పులు చేసి తప్పనిసరి కాదని వెసులుబాటు కల్పించినా జగన్ ప్రభుత్వం మొండిగా ముందుకెళుతోంది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా రాష్ట్రంలో రైతులు 92శాతం అప్పుల్లో కూరుకు పోయారు. ఇది దేశంలోనే మొదటి స్థానం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన నాయకుల కూడా చట్టసభల్లో ఉంటూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తే చారిత్రాత్మక ద్రోహులుగా నిలచిపోతారని బి.టి.నాయుడు పేర్కొన్నారు.

# వైసీపీ పాలనలో అందరికన్నా ఎక్కువ నష్టం యువతకే

### తెలుగు యువతకు పరిటాల శ్రీరామ్ పిలుపు

### నియోజకవర్గ తెలుగు యువత కమిటీ ప్రకటన

ధర్మవరం: వైసీపీ పాలనలో అందరికంటే ఎక్కువగా నష్టపోయింది..మోసపోయింది. యువతేనని ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ తెలుగు యువత కమిటిని ఆయన ప్రకటించారు. తెలుగు యువత అధ్యక్షునిగా మధుసుదన్, ప్రధాన కార్యదర్శిగా నెట్టెం రమణ, ఉపాధ్యక్షులుగా కమతం నాగరాజు, లింగప్ప, బలరాజులను, అధికార ప్రతినిధులుగా అమరా సుధాకర్‌నాయుడు, చరణ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా దేరంగుల రాజు, నరేష్, హరినాథ్, రమణ, కార్యదర్శులుగా యుగంధర్, తాతిరెడ్డి, సాకే అజయ్‌కుమార్, నీరుగట్టి గంగాద్రి, జయకృష్ణ, సోషియల్ మీడియా ప్రతినిధిగా రామకృష్ణలను నియమించారు. నూతన కమిటీకి పరిటాల శ్రీరామ్ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరం పట్టణంలో యువత చాలా ఎక్కువ మంది ఉన్నారని.. వారి సమస్యల మీద పోరాటం చేయాలని సూచించారు. ప్రధానంగా జాబ్ క్యాలెండర్ పేరుతో సీఎం జగన్ చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేవలం సచివాలయ ఉద్యోగాలు ఇచ్చామని చెబుతూ ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా ఎంతో మందికి మోసం చేస్తున్నారన్నారు.జగన్ పాలనలో జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని.. దీని ద్వారా నిరుద్యోగ యువత కూలీలుగా మారుతు న్నారన్నారు. అందుకే యువత ఎక్కువగా టీడీపీ వైపు చూస్తున్నారని..నూతన కమిటీ మరింత చురుగ్గా పనిచేస్తూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చేవిధంగా ముందుకెళ్లాలని శ్రీరామ్ సూచించారు.



# సూర్యచంద్రులు ఉన్నంతకాలం దేవినేని రమణ ప్రజల గుండెల్లో ఉంటారు: మాజీ మంత్రి దేవినేని ఉమ



విజయవాడ: స్వర్గీయ దేవినేని వెంకటరమణ జయంతి సందర్భంగా గొల్లపూడి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి దేవినేని రమణ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవినేని రమణ భౌతికంగా మన మధ్య లేకపోయినా సూర్య చంద్రులున్నంత కాలం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఒక కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన దేవినేని రమణ అన్న ఎన్టీఆర్ చంద్రబాబు నాయకత్వంలో నాయకుడిగా, శాసనసభ్యుడిగా, విద్యాశాఖ మంత్రిగా ప్రజలకు సేవలందించారని శాసనసభలోకి అడుగుపెట్టకముందే కాలవలు పూడిక తీయించిన ఘనత దేవినేని రమణదేనన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో రాష్ట్రానికి స్ఫూర్తిగా నిలిచారని.. కృష్ణాజిల్లాలో రాష్ట్రంలో ఆయన చేరగని ముద్ర వేశారని దేవినేని ఉమా కీర్తించారు. రమణ అందించిన స్ఫూర్తి ఎప్పుడు మనలో ఉంటుందని ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్సీ సెల్ నేతల అరెస్ట్

అమరావతి: మందడంలో హైటెన్షన్ నెలకొంది. అసెంబ్లీ ముట్టడికి వచ్చిన టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు, ఎస్సీ సెల్ నేతలను పోలీసులు నిర్బంధించారు. అసెంబ్లీ సమీపంలో మూడంస్తుల భవనం ఎక్కారు. మూడున్నరేళ్ల వైసీపీ ప్రభుత్వ దగాపై టీడీపీ ఆందోళన చేపట్టిన నేపథ్యంలో టీడీపీ ఎస్సీ సెల్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.

# కాకినాడలో రోడ్డుపై ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు

కాకినాడ: రాష్ట్రంలో రోడ్లపై ప్రయాణించాలంటే జనం హడలిపోతున్నారు. ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల రోడ్లు మరింత దారుణంగా తయారైయ్యాయి. అడుగుకో గుంత... గజానికో గొయ్యిలా రాహదారుల దుస్థితి ఉంది. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని ఇటీవల తెలుగుదేశం పార్టీ గుంతల మయం అయిన రోడ్లపై వినూత్నమైన నిరసన తెలియజేసి, రోడ్లను తక్షణం మరమ్మతు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అయినప్పటికీ నేటికీ ఏపీలో రోడ్ల దారుణంగా ఉన్న పరిస్థితి కనిపిస్తుంది. ఇక ఏపీలో రోడ్ల దుస్థితిపై తాజాగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి మరింత దారుణంగా



మారింది. ఏలేశ్వరం మండలం రమణయ్య పేట వద్ద రోడ్డుపై ఆర్టీసీ బస్సు దిగబడి ఇరుక్కుపోయింది. దీంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడ్డారు.



# చికిత్స పొందుతున్న టీడీపీ నేతను పరామర్శించిన నెట్టం రఘురామ్



విజయవాడ: ఇటీవల అస్వస్థతకు గురై రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తిరువూరు నియోజకవర్గం, ఏ కొండూరు మండల టిడిపి అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డిని పార్టీ నేతలు నెట్టం రఘురామ్, లింగమనేని శివరామప్రసాద్‌లు పరామర్శించారు. ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి నిలువు దోపిడీ

- ప్రభుత్వంపై విరుచుకుపడ్డ టీడీపీ నేతలు



ఏలూరు: టీడీపీ ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కి పారదర్శకంగా భారీ దోపిడీకి పాల్పడుతున్న ముఖ్యమంత్రి చరిత్రలో జగన్ మోసపురెడ్డిగా చిరస్థాయిగా నిలుస్తారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి చెందిన వివిధ అనుబంధ విభాగాల నేతలు ధ్వజమెత్తారు. వివిధ సంక్షేమ పథకాల్లో కోతలు విధించటం, కొన్ని పథకాలను రద్దు చేయటాన్ని నిరసిస్తూ మంగళవారం టీడీపీ నేతలు చోడే వెంకటరత్నం, షహన్‌షా, జాలా బాలాజీ, జింజు మోజెస్, వీరంకి త్రినాథ్, మందపల్లి అబ్రహం పాలస్, పోలిశెట్టి తులసి రామ్‌లు వై.సి.పి ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాలకు చేస్తున్న నయవంచనపై ఒక ప్రకటనలో విరుచుకుపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్, కాపు సామాజిక వర్గాల సంక్షేమాన్ని వై.సి.పి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వారు విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం మూడేళ్ళ కాలంలో వివిధ వర్గాల సంక్షేమానికి రెండు లక్షల కోట్లు ఖర్చు చేస్తే, వై.సి.పి ప్రభుత్వం ఇదే సమయంలో లక్షా 65 వేల కోట్లు ఖర్చు చేశామని ఆర్భాటంగా ప్రకటించిందని, వాస్తవానికి దీనిలో అధిక మొత్తం వై.సి.పి నాయకుల జేబుల్లోకి చేరిందని ఆరోపించారు. ఇచ్చేది గోరంత, దోచుకునేది కొండంత అన్న చందాన జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతోందని వారు ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నివర్గాల మేలు కాంక్షిస్తూ ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేసి ఎంతోమంది పేదలను వంచించిన ఘనత వై.సి.పి ప్రభుత్వానికి దక్కుతుందని, అలాగే టి.డి.పి పథకాల పేర్లు మార్చి వాటిద్వారా సగం మందికి కూడా ప్రయోజనం కల్పించని సామాజిక ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సబ్ ప్లాన్ నిధులు పక్కదారి, అమ్మఒడి కుదింపు, డ్వాక్రా మహిళలకు టోకరా, కరెంటు బిల్లుల ఆధారంగా పింఛన్‌లో కోత వంటివాటి ద్వారా జగన్ ప్రభుత్వం ప్రజలను నయవంచనకు గురిచేస్తోందని ఆరోపించారు. బియ్యం అక్రమ రవాణా చేస్తూ వై.సి.పి నాయకులే పేదల సంక్షేమానికి గండి కొడుతున్నారని విమర్శించారు.

# ఆత్మకూరులో సభ్యత్వ నమోదు



శ్రీశైలం: శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బండి ఆత్మకూరు మండలం వెంగలరెడ్డిపేట గ్రామంలో టీడీపీ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.

# పోలవరం ప్రాజెక్టుపై జగన్‌రెడ్డి దుష్ప్రచారం

● నిర్వాసితుల్ని ఆదుకోవడంలో ఘోరంగా విఫలం : బొరగం శ్రీనివాసులు




**పోలవరం:** ఏపీ ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ విషయంలో అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్‌రెడ్డి అన్ని అసత్యాలు, అబద్దాలు చెబుతున్నారని బొరగం శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన... తెలుగుదేశం హయంలో ప్రతి వారం సోమవారాన్ని పోలవరంగా మార్చి పనులు పరుగులు పెట్టించారని, ప్రాజెక్ట్ నిర్మాణంతో పాటు నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అన్నారు. నాడు అధికారంలోకి రావడం కోసం పోలవరం నిర్వాసితులకు రూ.10 లక్షలు ప్యాకేజీ ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోగా నిర్వాసితుల్ని పూర్తిగా గాలికొదిలేశారని మండివడ్డారు. మూడేళ్ల జగన్‌రెడ్డి పాలనలో మూడుసార్లు గోదావరికి వరదలు వస్తే పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు కనీసం ఒక్క పూట కూడా భోజనం పెట్టలేని జగన్‌రెడ్డి... పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గురించి మాట్లాడే హక్కు జగన్‌రెడ్డి లేదని, ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే పునరావాసాన్ని వెంటనే పూర్తి చేయాలని బొరంగం శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

**జగన్‌రెడ్డి నయవంచన:**

టీడీపీ ప్రభుత్వం ఇదు సంవత్సరాల్లో బిసి సబ్ ప్లాన్ కింద రూ.36,472.65 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, జగన్‌రెడ్డి 2019 -20లో రూ.15,061 కోట్లు కేటాయింపులు చూపెట్టి ఆ నిధులను పెన్షన్లు, రేషన్, విద్యార్థుల పథకాల పేర్లతో దారి మళ్ళించి బిసిలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. అన్ని వర్గాలకు అమలు చేసిన పదకాలే బిసిలకు ఇస్తున్నారు తప్ప సబ్ ప్లాన్ నిధులను కేటాయించి ఉపాధి కల్పించే దిశగా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. మతం పేరుతో క్రిస్తియన్లను జగన్ మోహన్ రెడ్డి భారిగా మోసం చేస్తున్నారని రాష్ట్రంలో 60 వేల మంది పాస్టర్లు ఉంటె కేవలం 5 వేల మందికే ఆర్థిక సహాయం అందించి చేతులు దులుపుకున్నారని అన్నారు. దుల్హన్ పథకాన్ని రద్దు చేసిన జగన్‌రెడ్డి... ముస్లిం మైనార్టీలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూమల్ని రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని మండిపడ్డారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి

● టీఎన్‌టీయూసీ నేతల పిలుపు



**విజయవాడ:** జగన్ మోసపు రెడ్డి ప్రభుత్వం కార్మికుల పొట్టగొట్టిందని, మాట తప్పి భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేయడం దారుణమని, ప్రభుత్వ చర్యలకు నిరసనగా రాబోయే రోజుల్లో టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మూడు సంవత్సరాలు జగన్‌రెడ్డి పాలనలో నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని, పని లేక ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారని వారిని ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ చర్యలు చేపట్టకుండా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. కార్మికుల ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును పథకాలను పెంచాల్సింది పోయి... సంక్షేమ బోర్డులో ఉన్న పథకాల్ని నిలిపేయాలని చూడటం బాధాకరమన్నారు. 1214 ద్వారా సర్కులర్ ఇష్యూ చేసి పథకాల మొత్తం ఆపేసినటువంటి ఘనత, కార్మిక ద్రోహి ఈ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోకర ఆదిబాబు, రాష్ట్ర కార్యదర్శి తియ్యాల అప్పారావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్కిశెట్టి సాయి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజాలింగం తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ రణం కార్యక్రమాన్ని విజయంవతం చేయండి : గన్ని వీరాంజనేయులు



**ఏలూరు:** ఈనెల 23వ తేదిన ఏలూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో చేపట్టబోయే నిరుద్యోగ రణం కార్యక్రమాన్ని విజయంవతం చేయాలని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కోరారు. తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఏలురు నియోజకవర్గ టీడీపీ భాధ్యులు బడేటి రాధాకృష్ణతో కలిసి నిరుద్యోగ రణం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... జాబు కావాలంటే బాబు దిగిపోవాలని ఆరోజు ఊరూ వాడా ప్రచారం చేసిన జగన్... అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల కల్పనలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా 6 లక్షలపై చిలుకు ఉద్యోగాలు ఇస్తామంటూ బొంకిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ఆర్టీసీ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కలుపుకుని తాము గొప్పగా ఉద్యోగాలు కల్పించామని చెప్పుకోవడం జగన్‌రెడ్డి దివాళకోరుతనానికి నిదర్శమన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌రెడ్డికి యువత తర్వలోనే బుద్ధి చెబుతారని గన్ని హెచ్చరించారు.

**అరాచక శక్తులకు అడ్డాగా ఏపీ: బడేటి రాధాకృష్ణ (చంటి)**

అరాచక శక్తులకు ఏపీ అడ్డాగా మారిందని, రాష్ట్రంలో రౌడీలు, గుండాలు బరితెగించి ప్రవర్తిస్తున్నారని టీడీపీ నేత బడేటి రాధాకృష్ణ (చంటి) ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అనేక ఆశలు కల్పించిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క డీఎస్సీగా కూడా నిర్వహించకుండా మోసం చేశారని మండిపడ్డారు. జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేయడం దుర్మార్గమన్నారు. ఏలూరులో ఈనెల 23వ తేది తెలుగుయువత ఆధ్వర్యంలో చేపట్టే నిరుద్యోగ రణం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయంవతం చేయాలని కోరారు. 23వ తేదీన చేపట్టే నిరసన ర్యాలీ ఏలూరు పాతబస్టాండ్ వద్ద ప్రారంభమై ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు చేపట్టనున్నట్లు రెడ్డి సూర్యచంద్రరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరసన ర్యాలీని విజయవంతం చేయండి



**కైకలూరు:** ఏలూరుజిల్లా, కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం ఆటపాక గ్రామములో కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయములో తెలుగుయువత ఆధ్వర్యములో ఈ నెల 23న ఏలూరులో జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యలేని అసమర్ధ పాలనపై నిరసనగా జరుగబోవు ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ శ్రేణులకు పిలుపునిచ్చారు. జాబు కావాలంటే బాబు దిగిపోవాలని ఆరోజు ఊరూ వాడా ప్రచారం చేసిన జగన్... నేడు యువత జాబ్ ఎక్కడ అని అడుగుతుంది. అసెంబ్లీ సాక్షిగా 6 లక్షల పైచిలుకు ఉద్యోగాలు ఇచ్చానని బొంకిన జగన్ ఆ ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు. మన అందరి ప్రభుత్వం వస్తే మంచిరోజులు వస్తాయి అని ఒక్క చాన్స్ పేరుతో ఏపిలో ఉన్న అందరిని మోసం చేశావు. రాబోయే రోజుల్లో నిరుధ్యోగులంతా నీకు ఘోరీ కడతారు అంటూ మండిపడ్డారు.

# బీసీ సంక్షేమం గాలికొదిలేసిన జగన్‌రెడ్డి

● ఒంగోలు బీసీ సెల్ నేతల మండిపాటు

● బీసీ సెల్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని పిలుపు



ఒంగోలు: బీసీల సంక్షేమం కోసం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేసి బీసీల గొంతు కోశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పొదిలి శ్రీనివాసులు మండిపడ్డారు. మంగళవారం ఒంగోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నేడు విజయవాడ ఏ వన్ కన్వెన్షన్ నందు టీడీపీ అధినేత చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ సెల్ ప్రమాణ స్వీకారోత్సవానికి నియోజకవర్గంలోని బీసీ నాయకులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతోనే అన్న నందమూరి తారక రామారావు నాయకత్వంలోనే ఎంతోమంది బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించబడినదని, నేడు అదే బాటలోనే నారా చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతికి పాటుపడుతూ ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు తమ్మిశెట్టి రమాదేవి వ్యాఖ్యానించారు. తెలుగుదేశం ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో బీసీ సబ్ ప్లాన్‌కు రూ.36,472.65 కోట్లు కేటాయించి ఖర్చు చేస్తే... జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ మూడున్నరలో బీసీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులు ఇతర పథకాల మళ్లించారని రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గ్యానం సుబ్బారావు మండిపడ్డారు. బీసీ సంక్షేమానికి ఎంత ఖర్చు చేశారో జగన్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5.5 లక్షల నాయి బ్రాహ్మణులు ఉంటే 38 వేల మందికి మాత్రమే చేదోడు పథకాన్ని అందిస్తూ మిగిలిన నాయి బ్రాహ్మణలను వంచించారని రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి టి అనంతమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఆవుల శీను, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బలగాని వెంకటేశ్వర్లు, నగర బీసీ సెల్ అధ్యక్షులు నిడమానూరి రమేష్, నిర్మానూరు హనుమంతరావు, పటాపంజుల దుర్గా మల్లేశ్వరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిరువూరులో దేవినేని వెంకటరమణ జయంతి



తిరువూరు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ దేవినేని వెంకటరమణ 62వ జయంతి వేడుకలు తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందిగామలో దేవినేని రమణ జయంతి వేడుకలు

● నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితరులు



నందిగామ టౌన్ : నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు మంగళవారం నాడు ఉదయం దేవినేని వెంకటరమణ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక టీడీపీ నేతలతో కలిసి గాంధీ సెంటర్ మరియు రైతుపేట సెంటర్ వద్ద ఉన్న రమణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డివిఆర్ ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. నందిగామ రూపురేఖలు మార్చిన మహనీయుడు దేవినేని వెంకటరమణ అని అలాంటి మహనీయుడు ఈ రోజు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. దేవినేని రమణ లాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ఆడుతున్న మూడుముక్కలాటకు కాలంచెల్లే రోజు దగ్గరలోనే ఉంది

● అమరావతి రైతుల పాదయాత్రకు కృష్ణా జిల్లా టీడీపీ నేతల సంఘీభావం



అవనిగడ్డ: అమరావతి రైతుల మహాపాదయాత్రకు మంగళవారం టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అమరావతి రాజధాని రైతులు చేపట్టిన అమరావతి టూ అరసవల్లి మహాపాదయాత్ర మంగళవారం కృష్ణా జిల్లాలోకి ప్రవేశించిన నేపథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని పులిగడ్డ వారది వద్ద విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, మండలి బుద్ధ ప్రసాద్‌లు యాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. ఆంధ్రుల ఏకైక రాజధాని అమరావతినేని, జగన్‌రెడ్డి ఆడుతున్న మూడుముక్కలాటకు కాలం చెల్లే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, అమరావతి పరిరక్షణ సమితి జేఏసీ కన్వీనర్ ధూళిపాళ్ల లక్ష్మణ్ రావు, విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కమిటీ సెక్రటరీ గట్టిడి దుర్గాప్రసాద్, నియోజకవర్గ తెలుగురైతు సంఘం అధ్యక్షులు కానూరి కిషోర్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు డీసీసీబీ బ్యాంకులో గోల్‌మాల్

● రూ.3.50 కోట్ల రైతుల డబ్బును తరలించిన బ్యాంకు సిబ్బంది

● ఘటనపై చర్యలు చేపట్టాలని టీడీపీ శ్రేణుల డిమాండ్



పొన్నూరు: డీసీసీబీ బ్యాంకులో ఎనిమిది సొసైటీల రైతులకు సంభందించిన సుమారు రూ.3 కోట్ల 50 లక్షల సొమ్మును బ్యాంక్ ఉద్యోగుల ఖాతాలకు తరలించి వైసీపీ నేతలు దోచుకున్నారని నియోజకవర్గ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మార్చి నెల నుండి ఈ అంశాన్ని గోప్యంగా ఉంచడమే కాక సంభందిత ఉద్యోగుల మీద కనీసం పోలీసులకు ఫిర్యాదు చేయకపోగా గుట్టుచప్పుడు కాకుండా వాటాలు పంచుకుతింటున్నారని మండిపడ్డారు. బ్యాంక్ అధికారి నాగేశ్వరావుపై పలు అనుమాలు ఉన్నాయని ఆయనను వెంటనే విచారణ చేపట్టాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. రాబోయే 48 గంటల్లో ఈ కేసుపై విచారణ ప్రారంభించాలని, బ్యాంకు కుంభకోణం వెనుక ఉన్న అధికార పార్టీ నేతలపై సైతం చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల ఖాతాలకు జమ చేయాల్సిన సొమ్మును తిరిగి జమ చేసే వరకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేసి రైతులకు, ఖాతాదారులకు అండగా నిలుస్తామని శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలియజేసిన పార్టీ నాయకులు పొన్నూరు టిడిపి పరిశీలకుడు పెందుర్తి శ్రీనివాస్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఆకుల సాంబశివరావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీ కృష్ణ, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి తాడికొండ లక్ష్మీనారాయణ, మున్నంగి సుబ్బారెడ్డి, బోడి సుబ్బారావు, మందవ గౌతమ్, చలమలశెట్టి సీతారామయ్య, కార్యక్రమంలోఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు, ఐటిడిపి నాయకులు చెన్నుపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోత - బిల్లుల మోత

## • గార్మెంట్స్ పరిశ్రమకు కష్టాలు : కాలవ శ్రీనివాసులు




రాయదుర్గం: వేలాదిమందికి జీవనాధారమైన రాయదుర్గం గార్మెంట్స్ పరిశ్రమ జగన్ రెడ్డి పాలనలో ప్రస్తుతం కరెంటు కష్టాలను ఎదుర్కొంటోందని మాజీమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన పట్టణంలోని 31వ వార్డులో పార్టీ నాయకులతో కలిసి బాదుడే..బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటికి వివిధ రూపాల్లో ఆరుసార్లు కరెంటు చార్జీలను పెంచి సామాన్య మధ్యతరగతి కుటుంబాల వారిపై పెనుభారాన్ని మోపిందన్నారు. ట్రూ-అప్ చార్జీల పేరిట విడిస్తున్న అదనపు భారంతో గార్మెంట్స్ పరిశ్రమల వారు ప్రతినెలా వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. పగటిపూట పదేపదే కరెంటు కోతలతో ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుండగా, విద్యుత్ బిల్లులు మాత్రం మునుపటికన్నా చాలా ఎక్కువ మొత్తాల్లో వస్తున్నాయన్నారు. వర్షాకాలంలోనే కరెంటు కోతలను చూడాల్సి రావడం జగన్ అసమర్ధతకు తార్కాణమన్నారు. కరెంటు కష్టాలను తొలగించడానికి పాలకులు శ్రద్ధ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

### కాలవ ఎదుట కష్టాలు మొరపెట్టుకున్న పలువురు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వార్డులో రోడ్లు అధ్వాన్నంగా మారాయని పలువురు స్థానికులు కాలవ దృష్టికి తెచ్చారు. డ్రైన్లను శుభ్రపరచని కారణంగా వాటిలో నీరు ముందుకు కదలడం లేదన్నారు. దెబ్బతిన్న రోడ్లు, డ్రైన్లను కాలవశ్రీనివాసులు అక్కడే పరిశీలించారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతామని వారికి హామీ ఇచ్చారు. తమకు రేషన్ కార్డు తొలగించారని కొందరు, తమకు ఎప్పటినుంచో వస్తున్న పెన్షన్లు తీసివేశారని మరికొందరు ఆయనతో మొరపెట్టుకున్నారు. దుర్మార్గులైన పాలకులు సామాన్యులకు తీరని అన్యాయం చేస్తున్నారని, రాష్ట్రానికి మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అందరికీ మంచి జరుగుతుందని కాలవ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు ఇన్‌ఛార్జీ ఎల్లప్ప, వార్డు కమిటీ సభ్యులు ఆనంద్, దేవిరెడ్డి రామంజీనేయులు, చిదానంద, కృష్ణ, నాగేంద్రప్ప, కౌన్సిలర్ బళ్లారి జ్యోతి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జమీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, నాయకుల మారెప్ప, పైతోట సిద్ధప్ప, బీగాల వేణు, బుదూరు తిప్పేస్వామి, రావుత్ రాజశేఖర్, కెడిమి తిప్పేస్వామి, ముద్దుల నాగరాజు, నాయకులు తిప్పేస్వామి,పరమేశ్రీ,సిరిగేదొడ్డి తిప్పేస్వామి,ఆటో వెంకటేశులు, ఆటో మల్లేష్, పైతోట శీనా, చుంచుల రవి, రఘు, అశోక్, దాసరి సత్తి, జావీద్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ బాదుడుకు జనం బేజారు

## • కళ్యాణదుర్గంలో ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



కళ్యాణదుర్గం: మూడేళ్లుగా జనం ముక్కు పిండి డబ్బు వసూల్ చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని మాజీ శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చౌళం మల్లికార్జునలతో కలిసి కళ్యాణదుర్గం మండలం దురదకుంట గ్రామంలో మండల పార్టీ కన్వీనర్ డీకే రామాంజనేయులు, సర్పంచ్ గరికపాటి అరుణాసురేష్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ వైఖరిని ప్రజలకు తెలియజేసారు. మూడేళ్ళలో పార్టీలకు అతీతంగా అందరికి సంక్షేమ పథకాలు అంటూనే వందలో ఒకరికి సంక్షేమ పథకాలు ఇస్తూ అది గాస్, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యుల నుంచే లాగేస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ గుదిబండగా మారకుండా ఉండాలని ప్రభుత్వానికి హితువు పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేలు: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని శ్రేణులకు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సూచించారు. మున్సిపాలిటీ తేదేపా ముఖ్యనేతల మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ తెదేపా అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. తేదేపా సభ్యత్వ నమోదు, బాదుడే-బాదుడు కార్యక్రమాలు అక్టోబర్ నెల మొదటి వారం నుండి విస్తృతంగా నిర్వహించాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలి

## • శ్రేణులకు పుత్తా నరసింహారెడ్డి సూచన



కమలాపురం: తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగా రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు కమలాపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పట్టభద్రుల ఓటర్ నమోదు, డిగ్రీ, డిప్లమా పాసైన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదుకు అర్హులు అని కమలాపురం నియోజకవర్గం నుంచి ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో ఓటర్ నమోదు పెద్దఎత్తున చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, అన్నీ అనుబంధ విభాగాల పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా స్థాయి, నియోజకవర్గ కమిటీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేశ్ నోరు అదుపులో ఉంచుకోవాలి

## • గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం



ఎర్రగొండపాలెం: మంత్రి సురేశ్ తానే ఓ పెద్ద ఫేక్ మంత్రి అయ్యి ఉండి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన తనయుడు లోకేశ్‌లను ఫేక్ అనడం విడ్డూరంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి సురేశ్‌కు చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. చలో అసెంబ్లీ ముట్టడి కార్యాక్రమానికి వెల్లనీయకుండ పోలీసులు పార్టీ నాయకులకు నోటీసులు ఇవ్వడం దారుణమన్నారు. అధ్యాంతము, యర్రగొండపాలెంలో జరుగుతున్నా అవినీతి భాగోతంపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సురేశ్‌కు కళ్లు నెత్తినెక్కడంతో ఏం మాట్లాడుతున్నాడో... ఏం చేస్తున్నాడో తెలియకుండా వ్యవహరిస్తున్నాడని నియోజకవర్గంలో మంత్రి సురేశ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అవినీతి కార్యకలపాలు జరుగుతున్నాయన్నారు. మంత్రి అండదండలతో ఆయన అనుచరులు ఇసుక మొదులు భూకబ్జాలు, దోపిడీలు పెద్దఎత్తున చోటుచేసుకుంటున్నాయని అన్నారు.

# టిడిపి హయాంలోనే ఎస్సీ అభ్యున్నతి

● మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి



కామవరపుకోట: కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్సీ నేతలతో కామవరపుకోటలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ మాట్లాడుతూ టీడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా అంబేద్కర్ విద్యోన్నతి పథకంలో విదేశాల్లో విద్యాభ్యసించే 440 మందికి 10 లక్షల చొప్పున 44 కోట్ల ఆర్థిక సహాయం అందించామని, భూమి కొనుగోలు కార్యక్రమం కింద 135 కోట్లతో 3000 ఎకరాలు కొనుగోలు చేసి 1606 మహిళలను యజమానులుగా మార్చాం అన్నారు. జగన్ రెడ్డి ఇళ్ళ పట్టాల పేరుతో అసైన్డ్ భూములు లాక్కున్నారు. లిడ్ క్యాప్‌కు 2500 ఎకరాలు భూమిని కేటాయించి ప్రత్యేక బడ్జెట్‌తో చర్మకారులను ఆదుకుంటే... జగన్‌రెడ్డి లీడ్ క్యాప్ భూముల్ని కూడా లాక్కుని బడ్జెట్ కేటాయించకుండా నిర్వీర్యం చేశాడని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఎస్సీలకు రుణ సదుపాయం, వ్యవసాయ భూముల కొనుగోలు, బోర్ వెల్స్, ట్యూబ్ వెల్స్, సబ్మెర్సిబుల్ పంపు సెట్లు, పైపులైన్లు, పాడిపశువులు, నీటిపారుదల పథకాలు, విద్యుదీకరణ, నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాలను చేపట్టి ఎస్సీలను ప్రోత్సహించారని తెలిపారు. విద్యార్హత కలిగి డ్రైవింగ్‌లో అనుభవం ఉన్నవారికి 1739 ఇన్నోవా కార్లు అందించారని మురళీ పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి కొయ్యగూర వెంకటేష్ మాట్లాడుతూ జగన్ దళితులకు వివిధ పథకాలు రద్దుచేసి ద్రోహం చేశారని విమర్శించారు. వేల కోట్ల సబ్ నిధులను దారి మళ్లించారని ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ బ్యాంక్ లింకు లోన్లు రద్దు చేశారని, భూమి కొనుగోలు పథకం రద్దు చేశారని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ వంటి ఎన్నో పథకాలను రద్దు చేసి దళితులను మోసం చేశారని విమర్శించారు. తెలుగు యువత ప్రధాన కార్యదర్శి డోల విజయ్ మాట్లాడుతూ దళితులపై జగన్ రెడ్డి ధమనకాండ చేశారని, నిలదీస్తే నిర్బంధం, ప్రశ్నిస్తే బేడీలు, అడ్డుకుంటే అవమానాలు అనేలా రాష్ట్రంలోని దళితులపై జగన్ రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టి వ్యవహరించిందని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తుంగలో తొక్కి రాజకీయ కక్ష వేధింపులకు ఆయుధంగా వాడుకుని చట్టం అమలు లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. మండల ప్రచార కార్యదర్శి బొబ్బిలి డాన్ దివాకర్ మాట్లాడుతూ మాస్కు అడిగినందుకు విశాఖపట్నంలో డాక్టర్ సుధాకర్ ని వేధించి చంపేశారని, మద్యం ధరలను ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లాలో దళిత యువకుడు ఓం ప్రతాప్ ను చంపారని, అక్రమ ఇసుక రవాణాలను ప్రశ్నించినందుకు తూర్పుగోదావరి జిల్లాలో వరప్రసాద్‌కు గుండు గీయించారని, ఇలా ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారని విమర్శించారు.

# రాష్ట్రంలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదు

● భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



ఆళ్లగడ్డ: రాష్ట్రంలో పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని గతంలో ఎప్పుడూ కూడా ఈ స్థాయిలో ధరలు చూడలేదని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలను మరియు పెట్రోలు, డీజిల్ ధరలను నిరసిస్తూ ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడేళ్ళ వైసీపీ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ప్రభుత్వం మోపుతున్న అధిక ధరల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అఖిల ప్రియ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయలసీమ పశ్చిమ అభ్యర్థిగా రామగోపాల్‌రెడ్డి

● ప్రొద్దుటూరులో అభ్యర్థి పరిచయ కార్యక్రమం



ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల, ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జి.వి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశమై చర్చించారు. పట్టభద్రులంతా మరోసారి తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప టీడీపీ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరులో టీడీపీ నేతల బాదుడే బాదుడు



నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని 5వ వార్డులో బాదుడే బాదుడు కార్యక్రమంలో టీడీపీ పట్టణ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ డీజిల్, నిత్యావసర వస్తువులు, కరెంట్ బిల్లులు, గ్యాస్, ఇసుక, మద్యం, సిమెంట్, తదితర గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని వస్తువులపై వైసిపి ప్రభుత్వం రేట్లు పెంచిందని, గత ప్రభుత్వంలో ఉన్న రేట్లకు ఈ ప్రభుత్వంలో ఉన్న రేట్లకు మధ్య వ్యత్యాసాన్ని బాదుడే బాదుడు కార్యక్రమంలో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలహీనవర్గాలను వంచించిన ఘనత జగన్‌రెడ్డిదే



గాజువాక: గడచిన మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో బలహీనవర్గాలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వంచించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెల్లిందని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మండిపడ్డారు. మంగళవారం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బి.సి విభాగము లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బలహీనవర్గాలకు 56 కార్పొరేషన్లు ఇచ్చామని, గొప్పలు చెప్పుకునే ఈ వైసీపీ నాయకులు వారికి కేటాయించిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో బలహీనవర్గాలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా గుర్తించిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, ఆదారి వెంకట్రావు, గాజువాక అధికార ప్రతినిధి విల్లూరి శివప్రసాద్, 75 వ వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, బీసీ నాయకులు మళ్లీ సోమి నాయుడు, 67వ వార్డు ప్రధాన కార్యదర్శి కొమనాపల్లి సింహాచలం ముద్దాన లక్ష్మీనారాయణ చిక్కాల సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ నాయకులు బుద్ధ త్రినాధ పరిశీలకులు పాల్గొన్నారు.

# కక్షపూరితంగానే అమరావతిని నాశనం చేస్తున్నారు

**● అంతిమ విజయం రైతులదే... అమరావతి మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపిన ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు**



కందుకూరు: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాంతో పాటు పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు అమరావతి మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. యాత్రలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథం వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామికి నాగేశ్వరరావు పూజలు చేసి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం రైతు రథాన్ని కొద్ది దూరం నడిపారు. తరువాత రైతులు, నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొని 5 కిలోమీటర్ల దూరం నడిచారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, గౌతు శిరీష తదితరులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. కందుకూరు నియోజకవర్గం నుంచి సుమారు 200 మంది పాదయాత్రకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో అమరావతికి అనుకూలమని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట తప్పాడని విమర్శించారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా, అందరికీ అందుబాటులో ఉండేలా చంద్రబాబునాయుడు ముందుచూపుతో రాజధాని ప్రాంతాన్ని ఎంపిక చేశారని అన్నారు. కానీ మూడు రాజధానులు అంటూ జగన్‌రెడ్డి చేస్తున్న ప్రకటన చూసి అందరూ నవ్వుకుంటున్నారని నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కక్షపూరిత వైఖరితో ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతులను రోడ్డుపాలు చేసిన ఘనత జగన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈసారి ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కాగానే అమరావతి పనులు మొదలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండలాల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, జనిగర్ల నాగరాజు, నార్నె రోశయ్య, రాష్ట్ర కమిటీ నాయకులు బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, బత్తిన ఆదెమ్మ, నాయకులు నాదెళ్ళ సుబ్బారావు, పొడపాటి మహేష్, బొల్లినేని నాగేశ్వరరావు, వద్దేళ్ల రవిచంద్ర, బద్దిపూడి శిఖామణి, లింగాబత్తిన మాల్యాద్రి, దార్ల సుబ్బారావు, ఎలమందమ్మ, సవిడి బోయిన వెంకటకృష్ణ, కల్లూరి శైలజ, మయూరి, పొడపాటి రాధ, సలామ్, ఫిరోజ్, ఉన్నం వీరాస్వామి, పువ్వాడి వేణు, పోలుబోయిన శ్రీనివాసులు, షేక్ శతాక్షి తదితరులు పాల్గొన్నారు.

# దొనకొండ గ్రామ పంచాయతీలో బాదుడే బాదుడు



గిద్దలూరు: ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం అర్ధవీడు మండలంలోని దొనకొండ గ్రామ పంచాయతీలో స్థానిక టీడీపి నాయకులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణి చేస్తూ ప్రస్తుత ప్రభుత్వంలో పెరిగిన నిత్యావసర ధరల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో పేద మధ్య తరగతి ప్రజలకు మంచి జరగాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలని అశోక్‌రెడ్డిని మళ్ళీ గెలిపించుకుంటేనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, దొనకొండ గ్రామ పంచాయితీ నాయకులు చిలక కాశయ్య, వినయ్ వెంకటేశ్వర్లు, రమణయ్య, ఆంజనేయులు, దశరథ్, శ్రీను, రమేష్, యేసు యాకోబు, రవితేజ, బాబురావు, ప్రభాకం, ఈశ్వరయ్య, నాగులవరం గ్రామ టీడీపీ నాయకులు గుడిసె పిచ్చిరెడ్డి, నరాల పిచ్చి రంగారెడ్డి, కనుమర్ల సాయిరెడ్డి, అసుపల్లి శ్రీనివాసరెడ్డి, మారెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి కంటే జేబు దొంగలు నయం

**● ధరల భారంతో ప్రజల్ని దోచుకుంటున్నారు : జీవీ ఆంజనేయులు**



వినుకొండ: ధరలు దిగి రావాలంటే జగన్ దిగిపోవాలంటూ.. పల్నాడు జిల్లా టీడీవీ అధ్యక్షుడు జీ.వీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. మంగళవారం వినుకొండ పట్టణంలోని 18, 21, 25, 22 వార్డులలో వినుకొండ పట్టణంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రజలపై నిత్యావసరాల బాదుడు తగ్గించేలా చర్యలు చేపట్టాలని జీ.వీ డిమాండ్ చేశారు. ధరలు ఆకాశంలో, జగన్ ప్యాలస్‌లో ఉంటున్నారని, చెత్తపై పన్నేసిన చెత్త సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. తుగ్లక్ పాలనలో పెట్రోల్, డీజిల్‌పై బాదుడే బాదుడు, షాక్ కొట్టేలా విద్యుత్ ఛార్జీలు పెంపు, ఇసుకను బంగారం చేశారని మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ ఇస్తే ఓటీఎస్‌తో పేదల్ని దోచేశారని జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పన్ను పెంచి రాక్షస ఆనందం పొందుతున్నారని, జే బ్రాండ్స్‌తో ప్రజల రక్తం తాగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతీ కుటుంబంపై నిత్యావసరాల పెంపు భారం పడుతోందని, రాష్ట్రంలో సామాన్యులకు నిత్యావసరాల పెరుగుదల మోయలేని భారంగా ఉందని ఆక్షేపించారు. విద్యుత్ బిల్లులు, ఆర్టీసీ, ఇంధన ధరలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి కంటే జేబు దొంగలే నయమని, జేబు దొంగలు పర్సులు మాత్రమే కొట్టేస్తారని, జగన్ మాత్రం రాష్ట్రాన్ని దోచేస్తున్నారని జీవీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై జగన్‌రెడ్డి దమనకాండ

**● మండిపడ్డ గుంటూరు టీడీపీ నేతలు**



గుంటూరు: ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాలకు జగన్‌రెడ్డి చేసిన మోసాలను ఎండగడుతూ పలువురు టీడీపీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులూ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి దళితులపై దమనకాండకు పాల్పడుతుందన్నారు. జగన్ రెడ్డి దళితులకు పెద్ద మామ అవుతానని చెప్పి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతూ, పోలీసులను అడ్డు పెట్టుకొని ఎస్సీ, ఎస్టి, గిరిజనులపై ఏకంగా అట్రాసిటీ కేసులు బనాయించి ఘనత ఆయనకే చెల్లిందన్నారు. అంబేద్కర్ చేసిన రాజ్యాగం రాష్ట్రంలో అమలు జరగడం లేదని, రాజారెడ్డి రాజ్యాంగం మాత్రమే రాష్ట్రంలో అమలులో ఉందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో దళితులకు 27 పథకాలు ప్రవేశ పెట్టి వారి అభ్యున్నతికి కృషిచేశారని, ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా వాహనాలు ఇచ్చి జీవనోపాధి కల్పించారని అన్నారు. ముస్లింలకు దుల్హన్ పథకాన్ని రద్దు చేసి తిరిగి పలు ఆంక్షలు విధించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి మానుకొండ శివ ప్రసాద్, రాష్ట్ర ఎస్టి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ధారు నాయక్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్, రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు ముత్తిపోగు నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి దాసరి రమణ, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి జి. కోటేశ్వరరావు, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి ఎస్ మార్కు, జి. సల్మాన్ రాజుజిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి , నగర ఎస్సి సెల్ అధ్యక్షులు డి. యాకోబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సియం వెళ్ళే రోడ్డు వేసుకోలేడు కానీ, 3 రాజధానులు కట్టేస్తాడట..





కొండవీటివాగు వంతెనపై రహదారి అధ్వాన్నంగా ఇలా.. గుంతల్లో చేరిన వర్షపు నీటిని బకెట్లతో ఎత్తిపోస్తున్న సిబ్బంది

## ఈ దారి.. సీఎం రహదారి

ముఖ్యమంత్రి వెళ్లే దారిలో రోడ్డు దుస్థితి ఇది. సీఎం నివాసం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లే కృష్ణ కరకట్ట మార్గంలో కొండవీటి వాగుపై ఉన్న వంతెనపై గుంతలు పడడంతో వర్షపు నీరు చేరింది. దీంతో సోమవారం ఉదయం సీఎం కాన్వాయ్ వచ్చే ముందు వంతెన మీద ఉన్న గుంతల్లో నీటిని బకెట్లతో తొ... దారు. ఈ మార్గం చాలా చోట్ల ఇప్పటికే అధ్వ... పోయింది. కొన్ని నెలలుగా రహదారి పరిస్థితి దా... ఉన్నా పట్టించుకునే వారే లేరు.



NTR
TRUST
WE WORK THE TALK!

Nutriful

# న్యూట్రిఫుల్

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం,
వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై
సూచనలను అందిస్తుంది "న్యూట్రిఫుల్"

న్యూట్రిఫుల్ యాప్‌ని
డౌన్‌లోడ్ చేసుకోవడానికి
స్కాన్ చేయండి

## న్యూట్రిఫుల్ ప్రయాణాన్ని ప్రారంభించండి

డైట్ ప్లాన్
ఫిట్‌నెస్ ప్లాన్
న్యూట్రాస్యూటికల్స్ సలహాలు
జీవనశైలి మార్పులు

న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు
**+91 888 111 0468**
కి వాట్సాప్ చేయండి